## అహ్మదియ్యా వార్తలు

సయ్యిద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*.

اَللّٰهُمَّ اَيِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ
وَبَارِكْ لَنَا فِيْ عُمُرِهٖ وَاَمْرِهٖ

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ نَحْمَدُهٗ وَنُصَلِّيْ عَلٰى رَسُوْلِهِ الْكَرِيْمِ وَعَلٰى عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

وَلَقَدْ نَصَرَكُمُ اللّٰهُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّةٌ (ఆలె ఇమ్రాన్:124)


సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్
ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

# బదర్
(Telugu)వార పత్రిక
Weekly BADAR
Qadian

సంపుటి 6
సంచిక 35
వార్షిక చందా 575/-రూ॥

www.akhbarbadrqadian.in

02 సెప్టెంబర్, 2021 క్రీ. శ. 02 తబూక్ 1400 హి. శ.
23 మొహర్రం 1443 హి. ఖ.


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

مَا الْمَسِيْحُ ابْنُ مَرْيَمَ اِلَّا رَسُوْلٌ ۚ قَدْ خَلَتْ مِنْ قَبْلِهِ الرُّسُلُ ۗ

అనువాదం: మరియమ్మ కుమారుడు మసీహ్ కేవలం ఒక ప్రవక్త మాత్రమే. అతనికి ముందు అవతరించిన ప్రవక్తలందరు మరణించారు.

( మాయిదా: 76).

మానవునికి అనుగ్రహించబడిన శక్తి సామర్థ్యాలను పూర్తి స్థాయిలో వినియోగించుకున్నచో నిశ్చయముగా మానవుడు దైవ జనుడిగా మారిపో తుంటాడు........తమకు భాగ్యం లభించదని బాధపడుటకు అల్లాహ్ తాలా ఏదైన భాగ్యశీలురుల పట్టికను ప్రచురించి నాడా?.

**ఉపదేశము: సయ్యిదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం.**

నేను మీకు తెలుపునట్టి ఖచ్చితమైన విషయ మేమనగా, అల్లాహ్ తాలా మన కష్టాలన్నింటిని ఎంతో సులభం చేశాడు. ఎందుకనగా మన ఆరాధనల విధానం ఇతరుల కంటే వేరుగా ఉంటుంది. మన ఆరాధనలో నడుములు పడిపోయేలా, లేదా గోర్లు పెరిగిపోయేలా, లేదా నీటిలో నిలబడి లేదా గుహలలో దాక్కొని లేదా చేతులను ఎండగట్టుకొని లేదా రూపురేఖలు మారిపోయే విధానాలు లేవు. ఈ విధానాలపై ఆచరిస్తూ ఇతరులు దైవజనులుగా కావాలని ఆశిస్తుంటారు. కాని ఇలాంటి వారికి దైవ దర్శనమవడం ప్రక్కకు పెట్టినచో వారు మనవ సమాజానికే దూరమైపోతుండడాన్ని మనం చూస్తున్నాము. కాని మన ఆరాధనల విధానం ఇలాగా లేదు. ఇస్లాం ఎంతో సులువైన మార్గాన్ని నిర్ణయించినది. ఎంతో విశాల దృక్పథం గల మార్గం. ఈ మార్గంను గూర్చి అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పినాడు. ఇహ్దినస్ స్సిరాతల్ ముస్తఖీమ (ఫాతిహా: 6) ఇప్పుడు అల్లాహ్ తాలా ఈ దుఆను నేర్పించినప్పుడు కేవలం దుఆను నేర్పించి అందుకు తగిన విధివిధానాలను తెలుపకుండానే వదిలి వేయలేదు. అక్కడ అన్ని విధానాలు పొందుపర్చబడ్డాయి. అందుకే తదుపరి అధ్యాయములో దాని ఆమోధయోగ్యమును గూర్చిన సంకేతమును తెల్పడినాడు. అనగా జాలికల్ కితాబు లా రయిబ ఫీహి హుదన్ లిల్ ముత్తఖీన్ (బఖ్రాహ్:3) ఇది ఎంత గొప్ప విందు అనగా విందుకు కావలసిన పదార్థాములన్నింటిని ముందుగా సమకూర్చడం జరిగింది.

మొత్తానికి మానవునికి అనుగ్రహించబడిన శక్తి సామర్థ్యాలను పూర్తి స్థాయిలో వినియోగించుకున్నచో నిశ్చయముగా మానవుడు దైవ జనుడిగా మారిపో తుంటాడు. మరల నేను మీకు తెల్పు విశ్వసనీయమైన విషయమేమనగా ఈ సమాజంలో గొప్ప గొప్ప శక్తులు ఉన్నవారు జన్మిస్తుంటారు. వారు దైవతేజస్సును, స్వచ్ఛతను, వినమ్రతతో నిండి యుంటారు. ఏ వ్యక్తి కూడ తనకు తాను దురదృష్టవంతుడిగా భావించు కోకూడదు. తమకు భాగ్యం లభించదని బాధపడుటకు అల్లాహ్ తాలా ఏదైన భాగ్యశీలురుల పట్టికను ప్రచురించి నాడా?. దేవుడు చాలా కరుణామయుడు. అతని కరుణా సముద్రాల లోతుకన్న ఎక్కువ స్థాయిని కల్గియున్నది. ఆ కరుణా ఎన్నడు కూడ అంతమవదు. అతని కరుణను పొందుటకు ప్రయత్నించువారెవరు, అన్వేషించువారెవరు కూడ దానిని పొందకుండా ఉండలేరు. అందుకే మీరు రాత్రివేళలో మేల్కొని దుఆలు చేసుకోండి. అతని అనుగ్రహాన్ని యాచించండి. ప్రతి నమాజ్లో దుఆ చేయుటకు అనేక సందర్భాలున్నాయి. రుకూ, ఖయామ్, ఖఅద, సజ్దా మొ॥నవి గలవు. ఒక రోజులోని 8 గఢియలలో 5 సార్లు నమాజ్ చదవవలసి ఉంటుంది. ఫజర్, జొహర్, అసర్, మఘ్రిబ్ మరియు ఇషా. వాటిని అధిగమించి అష్రాఖ్ మరియు తహజ్జుద్ నమాజ్లు కూడ గలవు. ఇవన్నియు దుఆలు చేయుటకు ఎంతో చక్కటి సందర్భాలు. (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 319, ప్రచురణ 2018, ఖాదియాన్).

సయ్యిదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్హు అల్ హజర్ అధ్యాయపు 10వ సూక్తి ఇన్నా నహ్నూ నజ్జల్నా జ్జికర వ ఇన్నా లహు లహాఫిజూన్ ని విశ్లేషిస్తూ ఇలా తెలిపారు:

ఇదొక గొప్ప వైభవోపేతమైన సూక్తి. ఇది ఎంత అద్భుతమైన సూక్తి అనగా పవిత్ర ఖుర్ఆన్ సత్యతకు ఈ సూక్తి ఒక్కటే స్పష్టమైన నిదర్శనం. ఇందులో ఎన్నో ప్రత్యేకతలు గలవు. ముందుగా ఇన్నా ను ఉచ్ఛరించడం జరిగింది. ఆ తరువాత నా అనే పదాన్ని నహ్ను అనే పదంతో బలపర్చడమైనది. ఆ తరువాత ముందుకు వెళ్ళినచో ఇన్నా మరియు లామ్ ను తీసుకరావడం జరిగింది. ఒక విధముగా చూసినచో బలంగా బలపర్చినట్లుగా ఉన్నది. అవిశ్వాసులు ఇన్నక ల మజ్నూనున్ అనే వాక్యాన్ని ఉచ్ఛరించడంలో ఇతర పదాల సహాయన్ని బలపర్చుటకు తీసుకొని హేళన చేసేవారు. అందుకు సమాధానంగా అల్లాహ్ తాలా బలపర్చునట్టి 4 సందర్భాలను ఉపయోగించాడు. ఆపై ఇన్నా నహ్నూ నజ్జల్నా జ్జికర వ ఇన్నా లహు లహాఫిజూన్ అని తెలిపాడు. వినండి! మేము ఆఁ నిశ్చయముగా మేమే ఈ గౌరవ ప్రదమైన, ఖ్యాతిగాంచిన గ్రంథమును ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై అవతరింపజేశాము. మరల మేము మా ఉనికిపై ప్రమాణం చేసి చెబుతున్నాము. నిశ్చయముగా మేమే స్వయముగా దీనిని కాపాడుకుంటాము. (6వ పుటలో)

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

### 7గురు వ్యక్తులను అల్లాహ్ తాలా తన అభయ హస్తములోకి తీసుకొనును.:-

(1423) హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహ్ అన్హు ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: అతని అభయ హస్తము గాకుండా మరే అభయ హస్తములేని రోజున (ప్రళయ దినమున) అల్లాహ్ తాలా 7గురు వ్యక్తులను తన అభయ హస్తములోకి తీసుకొనును. వారు న్యాయబద్ధమైన చక్రవర్తి, దైవారాధనలోనే జీవితాన్ని గడిపిన వ్యక్తి, మనస్సు ఎల్లప్పుడు దైవధ్యానంలో నిమగ్నమైన వ్యక్తి, కేవలం ప్రీతి కొరకు ఇతరును అభిమానించుచూ, అల్లాహ్ కొరకే కలిసి ఉంటూ, అల్లాహ్ కొరకే విడిపోయే వ్యక్తి, ఒక అందమైన మహిళ ఆహ్వానించినప్పుడు నేను దేవునికి భయపడుచున్నాను అని తెల్పి ఆ మహిళ నుండి దూరముగా ఉండునట్టి వ్యక్తి, దాన ధర్మాలు చేసి చివరికి తన కుడి చేయి చేసిన పనిని ఎడమ చేతికి తెలియనివ్వకుండా జాగ్రతపడు అనగా ఎవరికి తెలియకుండా వ్యవహరించు వ్యక్తి, ఏకాంతంలో అల్లాహ్ను గుర్తుచేసుకుంటూ కన్నీరు దారబోయునట్టి వ్యక్తి.

(1424) హజ్రత్ హారిస్ బిన్ వహబ్ ఖజాయి రజి ఇలా ఉల్లేఖించారు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పుచుండగా నేను ఇలా విన్నాను. హుజూర్ (స) ఇలా తెలిపారు: దాన ధర్మాలు చేయండి, ఎందుకనగా ఆ రోజులు అతి సమీపంలోనే ఉన్నాయి. అనగా మీలో ఒకరు దాన ధర్మాలు చేయుటకు వీధి వీధి తిరిగిన కూడ ఎదుటి వ్యక్తి ఆ వ్యక్తితో ఒకవేళ మీరు నిన్న దానం చేసినచో బహుశా నేను తప్పక తీసుకునేవాడిని, కాని నేడు నాకు ఆ అవసరం లేదు అని సమాధానం ఇచ్చును.

(సహీ బుఖారి, కితాబుల్ జకాత్ సంపుటి 3, (ప్రచురణ 2008, ఖాదియాన్).


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

ఇన్శా అల్లాహ్ ఈ రోజు ఇంగ్లాండ్ యొక్క జల్సా సాలానా ప్రారంభము వుచున్నది. ముందుగా నేను తెల్పునదేమనగా, ఈ రోజులలో జల్సా అన్ని విధాలుగా విజయవంతముగా పూర్తి గావడం కోసం చాలా దుఆలు చేయండి. అల్లాహ్ తాలా ఈ రోజులలో ప్రత్యేకించ ధార్మిక వాతవరణంను నెలకొల్పును గాకా!. పాల్గొనువారందరి మనస్సులో ధార్మికతను, పవిత్రతను పెంచునుగాకా!.

ఈ సంవత్సరం ఇలా జల్సా వినడం, చూడడం వంటి ఏర్పాట్లు చేయడం నిర్వాహకులకు ఒక క్రొత్తదనం. పాల్గొనేవారికి కూడ క్రొత్తదనమే. నిర్వహకుల ద్వారా అతిథులకు ప్రతి సంవత్సరం ఏర్పాటు చేసే సౌకర్యాలు ఈ సంవత్సరం కల్పించలేక పోతున్నాము. ఈ సంవత్సరం ఏర్పాటు చేద్దామని అనుకున్నాము, కాని ఏర్పాటు చేయలేకపోయాము. కావున అతిథులు మరియు జల్సాలో పాల్గొనువారు ప్రస్తుత పరిస్థితులను అర్థం చేసుకొంటూ ఏర్పాట్లలో ఏమైన లోపాలు ఉన్నచో వాటిని మన్నించండి.

జల్సా రోజులలో దైవ స్మరణ చేయండి. సభలలో కూర్చొన్నప్పుడు దైవ స్మరణ చేయవలెను. దీని లాభమును తెలుపుతు ఉజ్కురుల్లాహ యజ్‌కురుకుమ్ అనగా మీరు అల్లాహ్ తఆలాను స్మరించినప్పుడు అల్లాహ్ తఆలా కూడ మిమ్ములను గుర్తు చేయుట ప్రారంభించును. తన యజమాని గుర్తుంచుకున్నచో అల్లాహ్ తఆలా గుర్తుంచుకున్న దాసుని కంటే ఎక్కువ అదృష్టవంతులు ఏ దాసుడుండును.

ఉపన్యాసములలో చేయబడే బాహ్య వాక్యముల, మాటలను మాత్రమే ఇష్టపడ కూడదు. ఉపన్యాసకుడు ఎంతటి మహిమాన్వితంగా ప్రసంగిస్తున్నాడు, పదాలలో ఎంతటి వైభవము గలదనే విషయమును మాత్రమే ముఖ్య ఉద్దేశముగా భావించరాదు. నేను ఈ విషయమును ఇష్టపడను. నేను కల్పితముగా కాక మనస్పూర్తిగా కోరునదేమనగా ఏ పని చేసినా అల్లాహ్ కొరకు, ఏది మాట్లాడినా దేవుని కొరకు జరగవలెననే నా స్వభావము, మనస్సు కోరుకుంటున్నది.

ఈ సభలో పాల్గొంటున్న లేదా వింటున్న మనలోని ప్రతి ఒక్కరు తమలో వినమ్రత, విశ్వసనీయతను కల్పించుకొనువారు అగుదురు గాక! వాతావరణము కొరకు కూడ దుఆ చేయండి. ఈ రోజులలో వాతావరణము మనము నిర్వహిస్తున్న ఏ కార్యక్రమానికి ఆటంకము కలిగించకుండా చేయును గాక! అల్లాహ్ తాలా దీనిని మన ప్రయోజనము కొరకు చేయుగాక!.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ (క్రీ.శ 06 ఆగష్టు 2021, ( 06 జహూర్ 1400 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

ఇన్శా అల్లాహ్ ఈ రోజు ఇంగ్లాండ్ యొక్క జల్సా సాలానా ప్రారంభము వుచున్నది. ముందుగా నేను తెల్పునదేమనగా, ఈ రోజులలో జల్సా అన్ని విధాలుగా విజయవంతముగా పూర్తి గావడం కోసం చాలా దుఆలు చేయండి. అల్లాహ్ తాలా ఈ రోజులలో ప్రత్యేకించ ధార్మిక వాతవరణంను నెలకొల్పును గాకా!. పాల్గొనువారందరి మనస్సులో ధార్మికతను, పవిత్రతను పెంచునుగాకా!. నేడు నలుమూలల వ్యాపించిన ఈ మహామ్మారి వలన ఇక్కడ ప్రత్యక్షముగా పాల్గొనువారి సంఖ్య తక్కువగానే ఉన్నప్పటికి అధికులు తమ తమ ఇళ్ళలో మరియు కొన్ని ప్రాంతాలలో జమాఅత్ పరంగా మస్జిద్‌లలో, మిషన్ హౌజ్‌లలో జల్సా కార్యక్రమాలను చూడడానికి, వినడానికి ఏర్పాట్లు చేసినట్లుగా నాకు తెల్పినారు. ఏది ఏమైనప్పటికి ఈ విధముగా జల్సాలో పాల్గొను ప్రతి ఒక్కరు వారు కూడ జల్సా ప్రాంగణంలోనే కూర్చున్నాము అనే ఆలోచనచో జల్సాలో పాల్గొనవలెయును. అలా వారు కూడ జల్సా ప్రాంగణంలో ఉండి జల్సాలో పాల్గొన్నవారగుదురు. ఈ మూడు రోజులు కార్యక్రమాలను వింటూ, దుఆలు చేస్తూ గడుపవలెయును.

ఈ సంవత్సరం ఇలా జల్సా వినడం, చూడడం వంటి ఏర్పాట్లు చేయడం నిర్వాహకులకు ఒక క్రొత్తదనం. పాల్గొనేవారికి కూడ క్రొత్తదనమే. నిర్వహకుల ద్వారా అతిథులకు ప్రతి సంవత్సరం ఏర్పాటు చేసే సౌకర్యాలు ఈ సంవత్సరం కల్పించలేక పోతున్నాము. ఈ సంవత్సరం ఏర్పాటు చేద్దామని అనుకున్నాము, కాని ఏర్పాటు చేయలేకపోయాము. కావున అతిథులు మరియు జల్సాలో పాల్గొనువారు ప్రస్తుత పరిస్థితులను అర్థం చేసుకొంటూ ఏర్పాట్లలో ఏమైన లోపాలు ఉన్నచో వాటిని మన్నించండి. ఆపై త్వరగా పరిస్థితులు చక్కబడాలని దుఆలు చేయగలరు. గతంలో జరుపుకున్నట్లుగా ఎంతో వైభముగా జరుపుకొను రోజులు రావాలని దుఆ చేయగలరు. కొన్ని నిబంధనల మేరకు మమ్ము జల్సాలో పాల్గొనివ్వడం లేదని, కొన్ని చోట్ల ఎంపిక సరిగా జరుగలేదని కొందరు బాధపడుచున్నారు. ఈ విషయంలో నిర్వాహకులు కూడ తమతమ కారణాలను వినిపిస్తున్నారు. అనగా కొంత మంది ప్రాంతీయ జమాఅత్ పదవిదారులు కారణాలను తెల్పుచున్నారు. కావున వారు తెల్పునట్టి కారణాలు సరియైనవా? కావా? అని చూసేబదులు నేను జమాఅత్ సభ్యులకు తెల్పు విషయమేమనగా, ఈ విషయంలో కూడ చూసి చూడనట్టుగా వ్యవహరించండి. మొదటి ప్రయత్నం వలన కొన్ని పొరపాట్లు చోటు చేసుకున్నాయి అని భావించండి. అందుకే మన్నించండి, ఎలాంటి కోపతాపాలు మనస్సులో పెంచుకోకండి.

ఈ విషయం తరువాత జల్సా మరియు ఆతిథ్య మర్యాధలను గూర్చి కొన్ని విషయాలను మీ ముందు ప్రస్తావించెదను. సాధారణముగా జల్సా కంటే ముందు నాటి జుమాలో అతిథులకు వారి వారి బాధ్యతలను గూర్చి తెల్పడం జరుగుతుంది. లేదా కొన్ని నిర్వాహణ పరమైన అంశాలను గూర్చి ప్రస్తావించెవాడిని. జల్సా ప్రారంభానికి ఒక జుమా ముందు ప్రసంగంలో ఆతిథ్య బాధ్యతలు చేపట్టువారిని గూర్చి, స్థానికులను గూర్చి, సేవలు అందించే వారిని గూర్చి వారి బాధ్యతలను, విధులను గూర్చి కొన్ని సూచనలు సలహాలు ఇస్తుంటాను. కాని ఈ సంవత్సరం విధులు నిర్వహించేవారిని గూర్చి మరియు అతిథులను గూర్చి గత జుమాలో ఏమి తెలుపనందున ఈ రోజు వాటిని గుర్తుచేస్తున్నాను.

ముందుగా గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, పరిస్థితులను కారణంగా చూపి ఆతిథ్యంలో లోటు చేయకూడదు. ఈ సంవత్సరం బయటి దేశాల నుండి రావలసిన 6 నుండి 7 వేల మంది అతిథులు జల్సాలో పాల్గొనడం లేదు. కేవలం ఈ దేశంలోని వివిధ నగరాల నుండే అతిథులు వస్తున్నారు. వారు కూడ చాలా తక్కువ సంఖ్యలో వస్తున్నారు. అందుకని పనులు సులువుగా ఉంటాయని ఏ మాత్రం శాంతముగా ఉండకూడదు. ఒకవేళ ఏదైన లోపం ఉన్నచో సమీప అతిథులకే, పరిచయం ఉన్న అతిథులకే ఎక్కువ అభ్యంతరాలు ఉంటాయి. అందుకే చాలా జాగ్రతగా, చాలా శ్రద్ధతో ప్రతి ఒక్కరికి ఆతిథ్య మర్యాదలు అందే విధముగా చూసుకోవాలి. ఎలాంటి లోపాలు లేకుండా చూసుకోవాలి. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఇంగ్లాండ్ జల్సాలో

సేవలందించు సేవకులు తమ తమ పనులలో అనుభవాన్ని కల్గియున్నారు. ఈ విషయాన్ని నిన్న నేను సేవకుల సమ్మేళనంలో కూడ తెలిపాను. అన్ని శాఖలకు చెందిన సేవకులు, బాలికలు, యువతులు, మహిళలు, బాలురు, యువకులు, పెద్ద వయస్సు వారు పూర్తి అనుభవాన్ని కల్గియున్నారు. పనులను చక్కబెట్టు సామర్థ్యమును కల్గియున్నారు. నూతనంగా పాల్గొను బాలబాలికలకు ఎంతో మంచిగా వారు పనులు నేర్పుతారు. కావున ఈ విషయంలో కూడ ఎలాంటి కంగారు పడవలసిన అవసరం లేదు. జల్సాలోని ప్రతి శాఖలో చాలా నిగూడ దృష్టితో చూస్తూ పనులను పూర్తి చేయు సేవకులు కూడ ఉన్నారు. పూర్తి చేస్తారు. కాని అల్లాహ్ తాలా ఆదేశించినందున, విశ్వాసులకు గుర్తు చేస్తుండాలి. ఫలితముగా వారికే లాభం కల్గుతుంది కావున తెల్పుచున్నాను. నేను ముందుగా తెల్పినట్లుగా జల్సా ఏర్పాట్లు ఈ సంవత్సరం చాలా తక్కువ స్థాయిలో ఉన్నాయి. కొన్ని సందర్భాలలో ఈ సంవత్సరం చాలా చిన్న స్థాయిలోనే జల్సా నిర్వహిస్తున్నారు కావున మేము దీనిని నెరవేస్తుంటాము అని అవసరాన్ని మించిన నమ్మకాన్ని పెంచుకుంటారు. ఫలితముగా కొన్ని విషయాలలో అశ్రద్ధ చూపడం వలన లోపాలు కనిపిస్తుంటాయి. చెడు ఏర్పడుతుంది. నూతనంగా జల్సాలో పాల్గొనువారు ఈ వ్యవహారంతో తప్పుడు అభిప్రాయాన్ని ఏర్పర్చు కుంటారు. కావున అతిథుల సౌకర్యార్థ్యం, మరియు నూతన సేవకులకు నేర్పించడం కోసం ఏర్పాట్లు పెద్ద ఎత్తులో లేకపోయినా కూడ ప్రతి శాఖ చాలా కీలకముగా భావించబడుతుంది. ప్రత్యేకించి నేడు వాతవరణం కూడ అనుకూలంగా లేదు. కావున కొన్ని శాఖలు తప్పని సరిగా ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలి.

సేవ చేయు ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, అతిథులు తక్కువగా ఉన్నను, ఎక్కువగా ఉన్నను జల్సాలో పాల్గొను అతిథులు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అతిథులు. కావున వారికి సాధ్యమైనంత మేరకు సేవలందించడం మన బాధ్యత. ఆతిథ్య గుణం ప్రవక్తల సమాజపు ఒక విశిష్ట లక్షణం. కావున ధార్మిక జమాఅత్ అయినందున మన ప్రథమ కర్తవ్యమేమనగా, మనలో ఉన్న ఆతిథ్య లక్షణం ఒక ప్రత్యేకతను కల్గి యుంటుంది. పైగా ఈ లక్షణం ఇంకా కొట్టొంచినట్లుగా కనిపించవలెను. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో కూడ అతిథులు వచ్చేవారు. అప్పుడు హుజూర్ (స) అతిథులను అనుచరులలో పంచేవారు. అనుచరులు కూడ చాలా సంతోషంతో అతిథులను తమ తమ గృహాలకు తీసుకవెళ్ళేవారు. మరుసటి రోజు ఉదయం అతిథులు ఏ విధముగా రాత్రిని గడిపారు, అనుచర లు ఎలాంటి మర్యాధలు చేశారు అని ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అడిగి తెలుసుకునేవారు. మంచి చెడులను అడిగి తెలుసుకునేవారు. సేవలను గూర్చి అడిగి తెలుసుకునేవారు. ప్రతి ఒక్కరు ఇంత గొప్పగా ఆతిథ్య మర్యాదలు చేయువారిని ఇంతకు ముందు ఎన్నడు చూడలేదని, వారు తమ హక్కులను పూర్తి స్థాయిలో చెల్లించారని సమాధానం ఇచ్చేవారు. (మస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 5, పుట 357, హదీస్ 15644, ప్రచురణ అలముల్ కుతుబ్ బెహ్రూత్ 1998).

ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నేర్పిన క్రమ శిక్షణ వలన అనుచరులు ఆ ఆదర్శమును మన ముందు, మన కోసం స్థిరపర్చినారు. నేటి కాలంలో మనం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను స్వీకరించినందున వారు (అ) కూడ అనుచరులు నడిచిచూపిన ఆ ఆదర్శమునకు అనుగుణముగానే నడుచుకోవాలని మనలను సూచించారు.

ఒక సందర్భములో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం తమ జమాఅత్ సభ్యులను ఉద్దేశిస్తూ ఇలా తెలిపారు: నన్ను కలవడానికి ఏ అతిథుడైన వచ్చినచో, అతడు మూర్ఖముగా, మొండిగా ప్రవర్తించినను అనగా అతిథులు కఠిన పదాలను లేదా కఠినముగా వ్యవహరించినను, వారి నడవడిక సరిగా లేకున్నను మీరు అతనిని భరించుము.

(మల్ఫూజాత్ సంపుటి 5, పుట 91)

ఇక్కడ వారు (అ) అన్య అతిథులను గూర్చి తెల్పినారు. కాని మనం గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, అతిథులు ఎవరైనా సరే, అహ్మదీయ్య అతిథులైనను ఒక ఆతిథ్య మర్యాధ చేయునట్టి వ్యక్తి అతని పట్ల గొప్పగా వ్యవహరించాలి. కఠిన వ్యవహారానికి కఠినముగా సమాధానం ఇవ్వకూడదు. మన వారైనను, అన్యులైనను వారికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చేసిన ఆతిథ్య మర్యాదలు అసాధారణమైన ఉదాహరణలుగా కనిపిస్తుంటాయి. తమ వారితో కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం అసాధారణ ఆతిథ్య ఉదాహరణలు మనకు కనిపిస్తుంటాయి. అలా ఎందుకు కనిపించవు. నేటి కాలంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారే ఇస్లాం యొక్క అందమైన చిత్రము బహిర్గతము అవునట్లుగా ఉన్నత గుణాలను ప్రదర్శించారు. వాటినే మనం నేడు ప్రపంచం ముందు ప్రవేశ పెట్టుచున్నాము.

హజ్రత్ ముఫ్తి ముహ్మద్ సాధిఖ్ రజిగారు ఇలా తెలిపారు: ఒకసారి నేను లాహోర్ నుండి ఖాదియాన్‌కు వచ్చాను. నన్ను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మస్జిద్ ముబారక్‌లో కూర్చొబెట్టారు. ఆ సమయంలో ఆ మస్జిద్ చాలా చిన్నగా ఉండేది. నేటికి కూడ మస్జిద్ చిన్నగానే ఉంటుంది. కాని ఆ రోజులలో ఇంకా చిన్నగా ఉండేది. ఒక చిన్న గదిని పోలినట్లుగా ఉండేది. మరల ఇలా తెలిపారు: మీరు కూర్చొండి. నేను మీ కోసం భోజనాన్ని తీసుకొని వస్తాను. నాతో ఈ మాటలు చెప్పి హుజూర్ (అ) ఇంట్లోకి వెళ్ళిపోయారు. ముఫ్తి సాధిఖ్ రజి గారు ఇలా తెలిపారు: ఒక పని మనిషితో బహుశా భోజనాన్ని పంపిస్తారు అని అనుకున్నాను. కాని కొన్ని నిమిషాల లోనే కిటికి తెరుచుకోగా నేను చూశాను. హుజూర్ (అ) తమ చేతిలో ఒక పల్లెమును పట్టుకొని నా కోసం భోజనం తీసుకవచ్చారు. ఒక ట్రేలో భోజనం మరియు ఇతర వంటకాలు తీసుకొని వచ్చారు. ఆపై నన్ను చూస్తూ మీరు భోజనం చేస్తూ ఉండండి. నేను ఇప్పుడే మంచినీళ్ళు తీసుకొని వస్తాను అని అన్నారు. మరల సాధిఖ్ రజి ఇలా తెలిపారు: ఆదుపుచేసుకోలేనంత దు:ఖముతో నా కన్నుల నుండి కన్నీరు కారాయి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వంటి మన నాయకులు, మార్గదర్శకులు మన కోసం ఇలాంటి సేవ చేయుచున్నచో మనం పరస్పరం ఏ స్థాయిలో సేవలు చేసుకోవలెనో ఆలోచించండి. (జికరే హబీబ్, పుట 327, రచయిత హజ్రత్ ముఫ్తి ముహమ్మద్ సాధిఖ్ రజి గారు ప్రచురణ ఖాదియాన్).

మరొక సందర్భములో చాదరులు మరియు దుప్పట్లు తక్కువ పడిన ప్పుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ చాదర్ మరియు దుప్పటిని కూడ అతిథులకు ఇచ్చారు. ఆపై ఇంట్లో ఉన్నటు వంటి దుప్పట్లు చాదర్‌లు అన్ని అతిథులకు ఇచ్చారు. స్వయముగా వారు రాత్రియంతయు ఎలాంటి దుప్పటి లేకుండానే రాత్రి గడిపారు. కాని తమకు బాధ కల్గిన విషయాన్ని ఎవరికి తెలియనియలేదు. (అస్‌హాబే అహ్మద్, సంపుటి 4, పుట 180, కథన సంఖ్య 73, ప్రచురణ రబ్వా).

ఇది ఆతిథ్యం కోరకు చేయవలసిన త్యాగస్ఫూర్తి ప్రామాణికం. కొన్ని సందర్భాలలో కొంత మంది త్యాగాలు చేస్తుంటారు. కాని వెంటనే ఆ త్యాగం వలన వారికి ఎంత ఇబ్బంది కల్గినదో వాటిని చెప్పుకుంటారు.

మరొక సందర్భములో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు: ఏ అతిథికి ఎలాంటి ఇబ్బంది కలుగకూడదని నేను ఆలోచిస్తూంటాను. ఇందుకోసం నేను పదే పదే నచ్చజెప్పుతుంటాను. సాధ్యమైనంత మేరకు అతిథులకు సౌకర్యాలను కల్పించండి. మరల ఇలా తెలిపారు: అతిథుల హృదయం అద్దం వలే సున్నితముగా ఉంటుంది. ఏ కొంచం ఏదైన తగిలినా కూడ వెంటనే పగిలిపోతుంది. మరల వారు (అ) ఇలా తెలిపారు: ఇంతకు ముందు నేను కూడ స్వయముగా అతిథులతో కలసి భోజనం చేసేవాడిని. ఫలితముగా ఏ విధముగా ఆతిథ్యం జరుగుతుంది అనే విషయం తెలిసిపోయేది. భోజనం ఏ విధముగా ఉన్నది?. ఎంత ఉన్నది?. అందరికి సరిపోయిందా? లేదా? అని చూసుకునేవాడిని. కాని నేను అనారోగ్యంనకు గురైన తరువాత భోజన విషయంలో పత్యం చేయడం ప్రారంభించిన నాటి నుండి ఆ విధానమును కొనసాగించలేక పోయాను. ఇదియే గాకా మరొక కారణం కూడ గలదు. అదేమనగా అతిథులు కూడ ఎక్కువ సంఖ్యలో రావడం మొదలు పెట్టారు. కావున చోటు సరిపోయేది కాదు. అందరు కలసి కట్టుగా కూర్చొని భోజనం చేయడానికి ఇబ్బందిగా ఉండేది. కావున వేరు వేరుగా భోజన సదుపాయాలను ఏర్పాటు చేయడం

జరిగేది. లేదా కొంత మంది తరువాత మరి కొంత మందికి భోజనంను వడ్డించే వారు. ఈ కారణం చేతనే తప్పని పరిస్థితులలో వేరు వేరుగా ఏర్పాట్లు చేయసాగారు. (మల్ఫూజాత్ సంపుటి 5, పుట 406).

హుజూర్ అ లంగర్‌ఖాన ఇంచార్జ్‌తో ఒకసారి ఈ విధముగా తెలిపారు: ఆ సమయంలో అనేక మంది అతిథులు వచ్చారు. చూడండి! అతిథులు అధిక సంఖ్యలో వచ్చారు. వారిలో కొందరు మీకు తెలుసు మరి కొందరు మీకు తెలియదు. అందుకే ప్రతి ఒక్కరిని గౌరవనీయులుగా భావిస్తూ వారికి సేవలు అందించుము. ఆతిథ్య మర్యాధలు చేయువారికి అతిథులందరు సమానమే. ఏ ఒక్కరిని ప్రత్యేక దృష్టితో చూడరాదు. అనగా ఫలాన వ్యక్తి పదవి దారుడు, ఫలాన వ్యక్తి నాకు తెలిసిన వాడు కావున వారిని మంచిగా చూసుకోవాలి, ఇతరుల కంటే ఎక్కువ సౌకర్యాలను కల్పించాలి అని ఆలోచించకూడదు. అందరిని అతిథులుగా భావించి అందరికి సమానంగా ఆతిథ్య మర్యాదలు చేయాలి. ప్రతి అతిథితో గౌరవంగా, మర్యాదగా నడుచుకోవాలి. ఇది ఆతిథ్యానికి మూల సూత్రం. హుజూర్ అ వారికి మరల ఇలా తెలిపారు: అతిథులకు పూర్తి స్థాయిలో సౌకర్యాలను కల్పిస్తూ, వారికి అన్ని రకాలుగా సేవలందిస్తారని మీ పట్ల నమ్మకాన్ని కల్గియున్నాను. (మల్ఫూజాత్ సంపుటి 6, పుట 226).

ఈ నమ్మకమే నేడు కూడ సేవలందించు వారిపై ఉండాలి. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన సేవలందించు అధిక సేవకులు ఈ నమ్మకాన్ని నెరవేర్చుతారు. ఎవరిలోనైన ఏవైన లోపాలు ఉన్నచో వాటిని సరి చేసుకోండి. తమ లోపాలను ఏ విధముగా దూరం చేసుకోవాలో స్వయముగా ఆలోచించుకోండి. లోపాలను దూరం చేసుకొని ఆతిథ్య ప్రామాణికాన్ని పెంచుకోండి. నాకు తెలిసినంత వరకు కొన్ని శాఖలకు చెందిన సేవకులకు కొంత మంది అతిథుల నుండి ఇబ్బందులు ఎదురవుతుంటాయి. కాని మనం మన ఉన్నత గుణాలను ఎట్టి పరిస్థితులలో కోల్పోకూడదు. ఉన్నత గుణాలను ప్రదర్శిస్తుండాలి. అతిథులు ఏమి అనినా కూడ సేవకులు తమ ఉన్నత గుణాలను ప్రదర్శించడమే తమ బాధ్యతగా గుర్తుంచుకోవాలి. ఈ సంవత్సరం బహుశా అతిథుల సంఖ్య తక్కువగా ఉన్నందున సేవకులకు కొన్ని సమస్యలు ఎదురుకాక పోవచ్చును. ఎదురు కావని సేవకులు కూడ భావిస్తున్నారు. కాని సేవకులు కొన్ని నిబంధనలను పాటించమని అతిథులకు సూచించినప్పుడు కొంత మంది అతిథులు చెడుగా భావించవచ్చును. ఉదా॥ మాస్క్ ధరించండి. ఇలాంటి చిన్న చిన్న విషయాల వైపు శ్రద్దను కల్పించినప్పుడు, దూరాన్ని పాటించండి అని సూచించినప్పుడు, సాధారణముగా ఇటు వంటి విషయాలను అధికులు పాటించరు. భోజనం చేస్తున్నప్పుడు కూడ కొన్ని నిబంధనలను పాటించాలి. ఇలాంటి విషయాలు అన్ని విన్న తరువాత కూడ ఏ అతిథి అయినా కఠినముగా ప్రవర్తించినచో లేదా ఆయా సూచనలను పాటించనిచో వారి మాటలు విని కూడ సేవకులు ప్రేమతో వారికి నచ్చజెప్పుటకు ప్రయత్నించాలి. సాధారణముగా అతిథులకు కూడ ఈ విషయం తెలుసును. వారు కూడ కొన్ని నిబంధనలను తప్పకుండా పాటించాలి. కాని కొందరు వారి స్వభావ రీత్య త్వరగా తప్పు పట్టుకుంటారు. ఇలాంటి ఒక్కొరిద్దరు మాత్రమే ఉంటారు. వీరే సమస్యలను సృష్టిస్తుంటారు. అలాంటప్పుడు సేవకుడు కూడ కఠినముగా ప్రవర్తించినచో సమస్య ఇంకా పెద్దది అవుతుంది. అందుకే ఎవరైనా ఎవరికైన నచ్చజెప్పాలని చూసినప్పుడు, ఏదైన విన్నపం చేయాలని భావించినప్పుడు, ఏదైన విషయాన్ని తెలియజేయాలనుకున్నప్పుడు ఎంతో ఓర్పుతో, సున్నితత్వంతో నచ్చజెప్పుటకు ప్రయత్నించాలి. అతిథులను గౌరవించడం విశ్వాసి లక్షణం అని ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారు. (సహి ముస్లిం, కితాబుల్ ఈమాన్, బాబుల్ హస్ అలా అక్రము అల్ జారు వ జ్జైఫూ.. హదీస్ 173).

అతిథులను గౌరవించడం విశ్వాసి లక్షణం. ఈ విశ్వాస లక్షణం ప్రతి ఒక్కరిలో కనిపించాలి. వర్షం కారణముగా హదీఖతుల్ మహ్దిలో పార్కింగ్ సామర్థ్యమును తక్కువగా కేటాయించడం జరిగింది. మైదానం విశాలంగా ఉన్నప్పటికి వర్షం కారణంగా మైదానం మొత్తం బురదగా మారినందున మరియు కారులు అక్కడ జారిపడిపోతాయని లేదా దిగబడుతాయని ముందు చూపుతో పార్కింగ్ సామార్థ్యాన్ని తగ్గించడం జరిగింది. అందుకే మరొక చోట పార్కింగ్‌ను ఏర్పాటు చేశారు. అక్కడి నుండి బస్సుల ద్వారా అతిథులను తీసుకరావడం జరుగుతుంది. కావున ఇక్కడ డ్యూటీలు నిర్వహిస్తున్న సేవకులు ఇక్కడికి కారులో వచ్చేవారికి ప్రేమతో నచ్చజెప్పాలి. కొందరు వెనుకా ముందు చూడకుండా నేరుగా వస్తుంటారు, ఆపై ఇంత దూరం వచ్చాము కదా! లోనికి అనుమతించండి అని ఒత్తిడి చేస్తుంటారు. అలాంటి వారికి కూడ చాలా ప్రేమతో నచ్చజెప్పాలి. అతిథులు మరియు డ్యూటీ వారు ఇరువురు పరిస్థితులను అర్థం చేసుకుంటూ నడుచుకోవాలి. పరస్పర సహాయ సహకారముల వలనే పనులు కూడ సులువుగా, వేగంగా పూర్తి అవుతాయి.

కావున ఇరువైపుల నుండి సహాయ సహకారములు అందుతూ ఉండాలి. మాకు సేవలు అందించుటకే సేవకులు నియమించబడ్డారని, కావున వారు మా ప్రతి మాటను వినాలని, అందుకు అనుగుణముగా నడుచుకోవాలని అతిథులు భావించకూడదు. అతిథులకు కూడ కొన్ని నిబంధనలు గలవు. వారు తప్పకుండా వాటిని అనుసరించాలి. అప్పుడే పని సరైన విధముగా వేగంగా పూర్తి అవుతుంది. అతిథులు కూడ ఎల్లప్పుడు గుర్తుంచుకోవాల్సిన విషయమేమనగా, ఇస్లాం ధర్మం ఆతిథ్యమిచ్చు వారికి అతిథులను గౌరవించాలి, మర్యాదతో చూడలని బోధించిన చోటనే అతిథులకు కూడ మీరు అతిథులైన కూడ మీపై కొన్ని బాధ్యతలు ఉంటాయనే విషయం వైపు శ్రద్ధను కనబర్చింది. మీరు అతిథులుగా ఎవరి ఇంటికైన వెళ్ళాలి అనుకున్నచో ఆతిథ్యమిచ్చు వారి స్వంత పనుల దృష్ట్యా వారు పిలిచినప్పుడు గాని లేదా వారికి ముందుగా తెలియజేసి గాని వారి ఇంటికి వెళ్ళాలి. అదే విధముగా మరల ఆతిథ్యమిచ్చు వారికి మీ ఇంటికి అతిథులు ఏ సమయంన వచ్చినా కూడ వారికి అతిథి మర్యాదులు అందించవలెనని హితబోధ చేసింది. మరోవైపు అతిథులకు ఒకవేళ మీరు వెళ్ళదలచినచో ముందుగా వారికి సమాచారంను అందించి వెళ్ళుము అని సూచించింది. ఒకవేళ ఎలాంటి సమాచారం లేకుండా వెళ్ళినచో ఒకవేళ ఆ ఇంటి యజమాని ఇంట్లోకి రాకూడదని ఆదేశించినచో ఎలాంటి ఫిర్యాదు లేకుండా తిరిగి వెళ్ళిపొమ్ము. జల్సా అతిథులకు సాధారణముగా ఈ ఆదేశం వర్తించదు. కాని నేను ముందుగా తెల్పినట్లుగా ఈ సంవత్సరం పరిస్థితుల దృష్ట్యా వయస్సును నిర్ణయించడం జరిగింది. కావున ఫలాన వయస్సు నుండి ఫలాన వయస్సు మధ్యవారు మాత్రమే రావలని తెల్పడం జరిగింది. అతి తక్కువ మరియు ఎక్కువ వయస్సును కూడ నిర్ధారించడం జరిగింది. ఇవియే గాకుండా ఆరోగ్యపరమైన ఇతర నిబంధనలు కూడ ఉన్నాయి. ఆరోగ్యమును దృష్టియందుంచుకొని కొన్ని షరతులను విధించడం జరిగింది. వాటిని దృష్టియందుంచుకొనియే ఈ విధి విధానాలను రూపొందించడం జరిగింది. అందుకే ఎంపిక చేసిన అభ్యర్థులను మాత్రమే, నిబంధనల ప్రకారం సరితూగు అభ్యర్థులను మాత్రమే పంపించగలరని జమాఅత్ పదవి దారులకు ముందుగానే తెలియజేయడం జరిగింది. నేను ముందుగా తెల్పినట్లుగా కొన్ని చోట్ల ఈ ఎంపికలో కొన్ని లోటుపాట్లు జరుగవచ్చును. మరికొందరు ఫిర్యాదులు చేస్తుంటారు. అదే విధముగా ఈ దేశంలోని కొంత మంది నూతన అహ్మదీయులు కూడ ఈ నిబంధనలను పూర్తి చేయకున్నను జల్సాలో తప్పకుండా పాల్గొనవలెనని పదే పదే విన్నవించుకున్నందున అనుమతించడం జరిగింది. బహుశా కొందరు మిత్రులు తమ ఈ దేశ బంధువులతో కలసి రావడానికి కూడ ప్రయత్నించవచ్చును. లేదా తమ ప్రాంత పదవి దారులపై మాకు తప్పకుండా అనుమతి ఇవ్వమని పట్టుపట్టి ఉండవచ్చును. కావున ఇలాంటి వారు గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, ఇలా చేసినచో వ్యవస్థను చిన్నా భిన్నం చేసిన వారగుదురు. ఫలితముగా సమస్యలు తలెత్తుతాయి.

అల్లాహ్ తాలా ఒక విశ్వాసి కొరకు ఒక ప్రాథమిక విధానాన్ని తెల్పినాడు. ప్రాథమిక గుణాలను గూర్చి మార్గదర్శకం చేశాడు. ఆదేశించాడు. ఇంటి యజమాని అనుమతి లేనిదే ఎవరి ఇంటికి వెళ్ళకూడదు. ఒకవేళ తిరిగి వెళ్ళిపొమ్ము అని అన్నచో ఎలాంటి అభ్యంతరం తెలుపకుండా తిరిగి వెళ్ళిపోవలెను. అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పినాడు. వ ఇన్ ఖీలలకుం ఇర్‌జిఊ ఫర్‌జిఊ హువఅజ్‌కా లకుం (అన్నూర్:29). ఒకవేళ మిమ్ములను తిరిగి వెళ్ళిపోమ్మని ఆదేశించినచో మీరు తిరిగి వెళ్ళిపోండి. మీ విషయంలో ఈ ఆదేశం చాలా పవిత్రతను కల్గించును. కావున జల్సా కొరకు రావడం,

జల్సాలో పాల్గొనడం యొక్క ముఖ్య ఉద్దేశమేమనగా, ప్రతి ఒక్కరు తమను తాము సంస్కరించుకోవడం, తమ మనస్సులను పవిత్రం చేసుకోవడం. బలవంతముగా పాల్గొనడానికి ప్రయత్నించే బదులు ఏ నిబంధనలను నిర్ణయించడం జరిగిందో వాటికి అనుగుణముగా నడుచుకోవడం చాలా పవిత్రతను కల్గిస్తుంది. కావున ఎవరైతే నాకు కూడ పదే పదే లేఖలు వ్రాసారో లేదా నిర్వాహకులను పదే పదే అనుమతి కోరుచున్నారో వారందరు నిర్దేశిత నియమాలను పాటించినచో చాలా బాగుటుంది. ఈ విషయంను చెడుగా భావించుకోకూడదు. ఈ విషయమై ఎలాంటి ఫిర్యాదు చేయకూడదు. ఇలాంటి పరిస్థితులలో చాలా బాధతో దుఆలు వెలువడుతాయి. వెలువడుతున్నాయి కూడ. కావున పరిస్థితులు త్వరగా చక్కబడాలని అల్లాహ్ తాలాతో దుఆలు చేయండి. తద్వారా అనేకులు తమ కోరిక మేరకు స్వతంత్రముగా జల్సాలో పాల్గొనవచ్చును. పవిత్ర ఖుర్ఆన్ ఆదేశాలకు అనుగుణముగా నడుచుకోవడానికి అనుచరులు చాలా విచిత్రముగా ప్రయత్నించేవారు. ఒక అనుచరుడు ఇలా తెలిపారు: నేను అనేక సంవత్సరాలుగా అనేక మంది ఇళ్ళలోకి అనుమతి రహిత సమయాలలో కూడ ఎందుకోసం వెళ్ళేవాడిననగా, నేను అనుమతి కోరినప్పుడు ఒకవేళ ఎవరైన నాతో ఇది సమయం కాదు, లోనికి రాకూడదు. మేము మిమ్మలను కలువలేము, ఇంట్లోకి రావడానికి అనుమతించలేము, కలుసుకోవడం కుదరదు, తిరిగి వెళ్ళిపొమ్ము అని అన్నచో , నా ఆకాంక్ష మేరకు ఎవరైన నాతో ఇలా అన్నచో నేను పవిత్ర ఖుర్ఆన్ యొక్క ఆదేశాన్ని పాటించినందుకు పుణ్యాన్ని కూడగట్టుకున్న వాడిని అవుతాను అని భావించాను. కాని నా ఈ కోరిక ఎన్నడు నెరవేరలేదు. అనగా ఒకరి ఇంటి ముందుకు వెళ్ళి అనుమతి కొరగా ఎవరు కూడ నిరాకరించలేదు.

(తఫ్సీర్ అద్దారుల్ మన్సూర్ సంపుటి 6, పుట 175-176, దారుల్ ఫికర్ బెహ్రూత్ 2011).

అనగా ఇరు పక్షాల వారు ఆతిథ్యమిచ్చువారు, అతిథులు ఇరువురు అల్లాహ్ తాలా ప్రీతి కొరకు తమ హక్కులను నెరవేర్చుటకు ప్రయత్నించేవారు. సాధారణ గుణగణాలను అలవర్చుకోవడం కోసం, పవిత్ర ఖుర్ఆన్ మార్గదర్శకాలను ఎంతో ఉత్సాహంతో, ఉద్వేగంతో ఆచరించు విషయంలో నేను ఈ విషయాన్ని మీ ముందు ప్రస్తావించాను. ఒక ప్రాథమిక మార్గదర్శకాన్ని తెలిపాను. కాని కొందరు ఎలా ఉన్నారనగా, తమ మాటను చెల్లుబాటు చేసుకోవడం కోసం అలాగైనచో నిర్వాహకులు కూడ నిరాకరించకూడదు అని సమాధానాలు ఇస్తుంటారు. సాధారణ రోజులలో నిర్వాహకులు నిరాకరించరు. నిరాకరించకూడదు. ఒకవేళ అలా నిరాకరించినచో వారు ఖచ్చితముగా ఆతిథ్యపు హక్కును చెల్లించని వారు అవుతారు. పైగా ఇస్లాం బోధనలకు విరుద్ధముగా నడుచుకున్న వారు అవుతారు. వాస్తవానికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ ఇస్లాం బోధనలకు అనుగుణముగానే నడుచుకోవాలని మనకు ప్రత్యేక మార్గదర్శకం చేశారు. పైగా తమ నడవడిక ద్వారా ఉదాహరణను నెలకొల్పినారు. అర్థరాత్రి వచ్చిన అతిథులను కూడ వారు (అ) గౌరవించి వారికి ఆతిథ్య మర్యాధలు చేశారు. కాని నను ముందు తెల్పినట్లుగా నేటి ఈ జల్సా ఏయే పరిస్థితులలో నిర్వహించబడుచున్నదో ఆయా పరిస్థితుల దృష్ట్యా అనుమతి రహిత అతిథులను పాల్గొనకూడదని నిరాకరిస్తున్నారు. కావున ఎలాంటి ఫిర్యాదు లేకుండా ఆయా ఆదేశాన్ని పాటించాలి. దీనితో పాటే నేను అనుమతి మరియు ఆహ్వానం లభించిన వారికి తెలియజేయునదేమనగా కేవలం తప్పని పరిస్థితులలో తప్ప మిగిలిన సమయం మొత్తం జల్సాలో పాల్గొనుటకు ప్రయత్నించగలరు. లేనిచో అనుమతి లభించిన వారు పాల్గొనకుండా ఉన్నచో వీరు ఎవరికైతే అనుమతి లభించలేదో వారి హక్కును హరించిన వారు అవుతారు. కావున వాతవరణం అనుకూలంగా లేదని కారణాలు చూపకూడదు.

వాతవరణం అనుకూలంగా లేదని వాదించేవారు గుర్తుంచుకోవలసిన విషయమేమనగా రబ్వా మరియు ఖాదియాన్‌లలో చలి కాలంలో బహిరంగ మైదానాలలో జల్సాలు నిర్వహిస్తుంటారు. రబ్వాలు ప్రస్తుతం నిషేదించడం వలన జల్సాలను నిర్వహించడం లేదు. చాలా సంవత్సరాలుగా నిర్వహించలేదు. కాని అంతకు ముందు చలిలోనే నిర్వహించేవారు. చలికాలంలో జల్సాలను నిర్వహించినప్పుడు మధ్య మధ్యలో వర్షాలు కూడ కురిసేవి. అయినా కూడ ప్రజలు ఎంతో సౌకర్యవంతముగా అక్కడే కూర్చొని, ఏదో ఒక వస్తువు ద్వారా తమను తాము కప్పుకొని జల్సాను వినేవారు. ఇక్కడ కూడ ఇస్లామాబాద్‌లో జల్సాలు నిర్వహించినప్పుడు వర్షాల వలన జల్సా ప్రాంగణమంతయు వర్షపు నీటితో నిండిపోయేది. చాలా బురదగా మారిపోయేది. క్రింద కూర్చొవడానికి కేవలం ఎండు గడ్డిని వేసేవారు. క్రింద కూర్చొవడానికి ఎలాంటి ఏర్పాట్లు ఉండేవి కావు. ప్రస్తుతం కర్ర పలకలపై కూర్చుంటున్నారు. నాకు గుర్తున్న విషయమేమనగా, ఒకసారి నేను జల్సాలో పాల్గొన్నప్పుడు వర్షాల కారణంగా జల్సా ప్రాంగణంలోకి కూడ వర్షపు నీరు వచ్చింది. నేల అంతయు బురద మయంగా మారిపోయింది. ప్రాంగణపు అంచులకు నీరు నిలచిపోయేది. కావున ప్రాంగణపు చివరిలో నమాజ్ సల్పుచున్నప్పుడు సభ్యుల నొసలు మరియు మోకాళ్ళు తడిచిపోయేవి. లేదా బురద అంటేది. నా విషయంలో కూడ ఇలా జరిగింది. కన్నులలోకి వర్షపు నీరు గాని లేదా బురద గాని వెళ్ళకుండా ఉండడం కోసం సజ్దాలో నుండి లేవగానే నొసటిని తుడ్చుకునే వారము. లేదా గడ్డిపోసలు అంటుకపోయేవి. కాని నేను చూసిన దృశ్యం ఏమిటనగా, అందరు ఎంతో ఉత్సాహంతో జల్సాలో పాల్గొనేవారు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన నేడు కూడ ఆ ఉత్సాహం ఉన్నది. సుమారు అహ్మదీయులందరిలో కూడ ఈ ఉత్సాహం ఉన్నదనే చెప్పవలెను. కాని కొందరు సున్నిత స్వభావికులు కూడ ఉంటారు. లేదా పరిస్థితుల కారణంగా లేదా కాలం గడిచిపోవడం వలన ప్రజలలో సున్నితత్వం చేకూరింది. అలాంటి వారికి నేను తెలియజేయునదేమనగా, ఒకవేళ వారికి జల్సా పాల్గొనుటకు అనుమతి లభించినచో వారు తప్పకుండా జల్సాలో పాల్గొనండి. ఎలాంటి సాకును చూపకండి. నేను ముందుగా తెల్పినట్లుగా మరొక విషయమేమనగా, కొందరికి తగాద పెట్టుకునే అలవాటు ఉంటుంది. మరి కొందరికి ఫిర్యాదు చేసే అలవాటు ఉంటుంది. మరి కొందరికి నిర్వాహకుల తప్పుఒప్పులను గూర్చి మాట్లాడుకునే అలవాటు ఉంటుంది. ఈ ఏర్పాటు ఇలా చేయవలసింది. ఇలా ఎందుకు చేయలేదు?. లేదా ఈ కారణం చేత మేము రాలేక పోయామని సాకును చూపుతుంటారు. మొత్తానికి ఈ విషయాలను గూర్చి వారు ఆలోచించుకోవాలి. ఈ రోజు, రేపు , ఎల్లుండి ఎవరెవరికైతే ఆహ్వాన పత్రాలు అందినాయో లేదా ఎవరికైతే అనుమతి లభించినదో వారు తప్పకుండా జల్సాలో పాల్గొనాలి.

కొన్ని నిర్వాహాన విషయములను గురించి కూడ చెప్తాను. భోజనము చేస్తున్నప్పుడు ఆహారము తీసుకొనుటకు లేదా భోజనము చేసేటప్పుడు ఎంత భౌతిక దూరము పాటించాలని నిర్వాహకులు చెప్తారో అంత భౌతిక దూరము తప్పక పాటించండి. భౌతిక దూరమును పాటించగలరని ప్రతి చోట వ్రాసి పెట్టడం జరిగింది. కాని ఎన్ని సూచనలు పెట్టినను వాటిని చదివే అలవాటు వుండనే వుండదు, అటువైపు దృష్టి సారించనే సారించరు. ప్రజలు ప్రస్తుతం భౌతిక దూరము పాటించడం లేకపోవడాన్ని చూస్తున్నాము. కావున భోజనము చేస్తున్నప్పుడు ఆహారము తీసుకుంటున్నప్పుడు భౌతిక దూరమును పాటించు విషయమును తప్పక గుర్తుంచుకోండి. భోజనము చేస్తున్నప్పుడు తప్పని పరిస్థితిలో మాస్క్ తీసివేయవలసి వచ్చును. కాని ఆహారము తీసుకొనేటప్పుడు వరుసలో నిలబడి వుండగా మాస్క్ తప్పక ధరించండి. విధులు నిర్వహిస్తున్న సేవకులు కూడతప్పకుండా ఆహారము వడ్డించేటప్పుడు తప్పక మాస్క్ ధరించండి. సేవలకులు మాస్క్ ధరించకపోయినచో లేదా అలసట వహించినచో అతిథులు ఇంకా ఎక్కువ ఆచరించరు. కావున సేవలకులు మరియు అతిథులు ఇరువురు తప్పకుండా పార్కింగ్, స్నాన గదులు లేదా రహదార్లలో నడుస్తు న్నప్పుడు లేదా సభా ప్రాంగణములో మాస్క్ ధరించవలెను. సభా ప్రాంగణములో కూడ మాస్క్ ధరించి కూర్చోవలెను. కాని తనిఖీ చేయుటకు నిర్వహకులు కొన్ని సార్లు మాస్క్ తీసి ముఖము చూపించాలని కోరినచో వారికి ఈ విషయములో సహకరించండి. ఏదైనా ఉపన్యాసము కొనసాగుతున్నప్పుడు నిర్వహకుల ఆధ్వర్యములో నినాదాలు చేసినప్పుడు నినాదాలకు సమాధాన మిస్తున్నప్పుడు మాస్క్ తొలగించకూడదు. కొందరు అజాగ్రత్తగా వ్యవహరిస్తారు. ఈ సారి ఈ నిర్వాహన పూర్తిగా క్రొత్త విధానంలో కొనసాగుతుంది. కావున చాలా జగ్రత్తగా వ్యవహరించవలసిన అవసరమున్నది.

తమను తాము రక్షించుకొనుటకు లేదా ఇతరులను కూడ సురక్షితంగా వుంచుకొనుటకు ముక్కు, మూతి రెండింటిపై కప్పుకోవలసిన అవసరమున్నది. గేట్‌లో ప్రవేశిస్తున్నప్పుడు కూడ రెండు రకాల తనిఖీ చేయబడును. ఏమ్స్ కార్డులు కూడ పరిశీలించబడును. బహుశా వ్యాక్సినేషన్ కార్డు, అనుమతి పత్రము కూడ పరిశీలిస్తారు కావచ్చును. కనుక ఈ విధంగా కూడ చెక్ చేసేవారికి సహకరించండి. ఇలా చెక్ చేయడం సరికాదని ఎక్కడ అనకండి. ఈ జాగ్రత్తలన్ని పాల్గొనేవారి మేలు కొరకే చేపట్టబడుచున్నవి.

తక్కువ సంఖ్య వలన ఇంతటి జాగ్రత్తల వలన రక్షణ పరంగా ఎలాంటి అలసత్వము మంచిది కాదని నేను చెప్పదలచితిని. ఇంతకు ముందు కూడ ఇటువంటి సూచనలు ఇవ్వడమైనది. కావున ఈ విసయములో డ్యూటీలో వున్న సేవకులు కూడ పాల్గొనేవారు కూడ పూర్తిగా జాగ్రత్త వహించవలెను. భోజనము గురించి నేను చెప్పదలచితిని.

మధ్యాహ్న భోజనము మార్కీలోనే ఇవ్వబడును. కావున నేను చెప్పిన విషయములను గుర్తుంచుకోవలెను. రాత్రి పూట ఆహారము ప్యాకెట్లో పెట్టి ఇవ్వాలని వీరు ప్రణాళిక రచించుకున్నారు. వారు తమ ఇంటికి తీసుకొని పోవచ్చును. త్వరగా పంచిపెట్టుటకు ప్రయత్నించబడును. కాని కొంత ఆలస్యమైనచో కంగారు పడకుండా వుండండి. జల్సా వినుట గురించి సాధారణంగా ప్రతి సంవత్సరం ఇవ్వబడే సూచలను మరల చెప్తాను. జల్సాను వినవలెను. చాలా కాలము తర్వాత కలిసినందుకు అక్కడ ఇక్కడ కూర్చొని తమ బంధుమిత్రులతో మాటలు మాట్లాడుటలో నిమగ్నము కాకూడదు. ఎందుకనగా జల్సా కొరకు వచ్చినందున జల్సా వినవలెను. చాలా మంది దగ్గరి బంధువుల కావచ్చును, ఒకరు మరొకరి మిత్రులు కావచ్చును, వివిధ నగరములలో వుంటున్నందున ఈ మహమ్మారి వలన చాలా సుదీర్ఘ కాలము తర్వాత కలుస్తున్నారు కావచ్చును. ఎందుకనగా జమాఅత్ సభలు నిర్వహించక చాలా కాలమవుతుంది. సుదీర్ఘ కాలము తర్వాత కలుస్తున్నందున వారు జల్సా కార్యక్రమాలను వినడంను వదిలి వేయకూడదు. దుఆల వైపు దృష్టి సారించకుండా వుండకూడదు. జల్సాకు వచ్చినందున దీనితో పూర్తిగా లబ్ధి పొందండి.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్హు జల్సా రోజులలో దైవస్మరణ వైపు దృష్టి సారించాలని ఒక ప్రత్యేక విషయమును తెలిపారు: ఇట్లనిరి. అల్లాహ్ తఆలా ఇట్లు చెప్పెనని నాకు ఆలోచన కలిగినది. జల్సా రోజులలో దైవ స్మరణ చేయండి. సభలలో కూర్చొన్నప్పుడు దైవ స్మరణ చేయవలెను. దీని లాభమును తెలుపుతు ఉజ్కురుల్లాహ యజ్‌కురుకుమ్ అనగా మీరు అల్లాహ్ తఆలాను స్మరించినప్పుడు అల్లాహ్ తఆలా కూడ మిమ్ములను గుర్తు చేయుట ప్రారంభించును. తన యజమాని గుర్తుంచుకున్నచో అల్లాహ్ తఆలా గుర్తుంచుకున్న దాసుని కంటే ఎక్కువ అదృష్టవంతులు ఏ దాసుడుండును.

(ఖుత్బాతే మహ్మూద్ సంపుటి 4, ప ఉట 258)

కనుక ఈ రోజులలో దైవ స్మరణ అల్లాహ్ తఆలా శుభములను మరింత ఆకర్షించుటకు కారణమగును. కావున ఈ రోజులలో ప్రత్యేకంగా దైవ స్మరణపై దృష్టి సారించండి. ప్రపంచవ్యాప్తంగా వ్యాపించి వున్న అహ్మదీయులు ఎక్కడ సభ వింటున్నను లేదా కుటుంబ సభ్యులతో కలిసి వింటున్నను దైవ స్మరణపై ప్రత్యేక దృష్టి సారించండి. తద్వారా మనము అల్లాహ్ తఆలా శుభములను ఆకర్షించువారమగుదుము. తమ ఆధ్యాత్మిక స్థితిని మెరుగుపర్చు కొనువారము కావలెను. అల్లాహ్ తఆలా శుభములను ఆకర్షిస్తు ప్రాపంచిక విపత్తుల నుండి కూడ తమను తాము మనము రక్షించుకోవలెను.

ఈ జల్సా వాతావరణము నుండి పూర్తిగా ప్రయోజనము పొందండి. విద్య, శిక్షణ గురించి ఉపన్యాసములను వినండి, దుఆల వైపు దృష్టి సారించండి. ఈసారి తక్కువ సంఖ్య వలన ప్రతి ఒక్కరి కొరకు కుర్చీలను ఏర్పాటు చేయనైనది. కావున అధిక సమయం వరకు కూర్చొనుటకు కూడ ఎలాంటి సాకులు చూపకూడదు. అయినను సభలోని ఒక కార్యక్రమము ఎక్కువ పొడుగ్గా వుండదు. సాధారణంగా రెండు లేదా రెండున్నర గంటలు లేదా ఎక్కువలో ఎక్కువ మూడు గంటలు లేదా సుమారు దీనికి దగ్గరగా వుండును. కావున నేలపై కూర్చోవలసి వచ్చినను ఇబ్బందికరమైన విషయము కాదు.

చివరలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఒక పంక్తిని ప్రవేశపెట్టుతాను. వారిట్లనిరి. అందరు జాగ్రత్తగా వినండి. నేను నా జమాఅత్ కొరకు, స్వయంగా నా కొరకు ఆశించునది, కోరునది ఏమనగా ఉపన్యాసములలో చేయబడే బాహ్య వాక్యముల, మాటలను మాత్రమే ఇష్టపడ కూడదు. ఉపన్యాసకుడు ఎంతటి మహిమాన్వితంగా ప్రసంగిస్తున్నాడు, పదాలలో ఎంతటి వైభవము గలదనే విషయమును మాత్రమే ముఖ్య ఉద్దేశముగా భావించరాదు. నేను ఈ విషయమును ఇష్టపడను. నేను కల్పితముగా కాక మనస్ఫూర్తిగా కోరునదేమనగా ఏ పని చేసినా అల్లాహ్ కొరకు, ఏది మాట్లాడినా దేవుని కొరకు జరగవలెననే నా స్వభావము, మనస్సు కోరుకుంటున్నది.

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 398-399)

ఇంకా ఇట్లనిరి. ముస్లిములలో ఏర్పడిన క్షీణత, దిగజారుడు తనమునకు ముఖ్య కారణము ఇదే. వాస్తవానికి ఎంతగానో సమావేశములు, సంస్థలు, సభలు నిర్వహించబడుచున్నవి, అక్కడ గొప్ప గొప్ప ఉపన్యాసకులు, లెక్చరర్లు తమ ఉపన్యాసములను చదువుతారు. కవులు జాతి స్థితిపై శోక పద్యములు చదువుతున్నారు. కాని వీటి ప్రభావము పడకపోవడానికి కారణమేమమిటి? జాతి అభివృద్ధి చెందే బదులు రోజు రోజుకు క్షీణించడానికి కారణమేమిటి? ఈ సభలకు వచ్చి పోయే వారు సదుద్దేశముతో రాకపోవడమే దీనికి ముఖ్య కారణము. (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 40)

మొత్తానికి మరల గుర్తుంచుకోవలసిన విషయమేమనగా ప్రతి ఉపన్యాసమును వినండి. ఉపన్యాసకుడు మంచిగున్నాడు, అతని ప్రసంగము వినవలెను, మరొకరి ప్రసంగము వినకూడదు అని ఆలోచించరాదు. ప్రతి ఉపన్యాసమును వినండి. జల్సాలో కూర్చొని పూర్తి వినమ్రత, శ్రద్ధతో వినవలెను. అల్లాహ్ తఆలా ప్రసన్నతను పొందాలనే వ్యాకులత వున్నప్పుడు ఈ వినమ్రత లభించును. ఇటువంటి వ్యాకులత ఉవన్నచో ఇది మన పరిస్థితులను చక్కదిద్దవచ్చును. మన సంతానమును కూడ సంస్కరించవచ్చును. వారిని సన్మార్గముపై నడిపించవచ్చును. ఇందుకు మనము ప్రయత్నించు చుండవలెను. ఈ సభలో పాల్గొంటున్న లేదా వింటున్న మనలోని ప్రతి ఒక్కరు తమలో వినమ్రత, విశ్వసనీయతను కల్పించుకొనువారు అగుదురు గాక! వాతావరణము కొరకు కూడ దుఆ చేయండి. ఈ రోజులలో వాతావరణము మనము నిర్వహిస్తున్న ఏ కార్యక్రమానికి ఆటంకము కలిగించకుండా చేయును గాక! అల్లాహ్ తాలా దీనిని మన ప్రయోజనము కొరకు చేయుగాక!.

--- ఖుత్బా సానియా ---

---

(1వ పేజీ తరువాత)

అల్లాహ్ అల్లాహ్ ఎంత గొప్ప బలపర్చుడమో చూడండి. ఎంత ఖచ్చితమైన వాగ్దానమో చూడండి.

ఈ సూక్తి విషయంలో ఇక్కడ ఒక విషయాన్ని తప్పకుండా గుర్తుంచుకోవాలి. అదేమనగా అవిశ్వాసుల హేళనలో మరొక విషయం కూడ దాగియున్నది. ప్రపంచానికే వైభాన్ని ప్రసాదించు ఇంత గొప్ప గ్రంథ అవతరణతో పాటు దేవదూతలు కూడ అవతరించాలి కదా?. అందుకు అల్లాహ్ తాలా ఈ విధముగా సమాధానంను ఇచ్చాడు. ఓ మూర్ఖులారా! మీరు దేవదూతలు అవతరించాలని కోరుకుంటున్నారు. ఈ గ్రంథానికి ఉన్న వైభవం దృష్ట్యా దీనిని రక్షించుటకు స్వయముగా నేను వస్తున్నాను. ఎవరు దురుద్దేశంతో ఈ గ్రంథమును పట్టుకోవడానికి ప్రయత్నిస్తారో చూస్తాను. అంత మాత్రమున దేవదూతలు పవిత్ర ఖుర్‌ఆన్‌ను కాపాడలేవని దీని అర్థం కాదు. ఎందుకనగా దేవదూతల యజమాని అయినా అల్లాహ్‌యే ఈ గ్రంథాన్ని కాపాడు తున్నప్పుడు స్థాయి పరంగా దేవదూతలు కూడ రక్షణ కల్పించుటకు వస్తుంటారు. కాని ఇన్నా లహు లహాఫిజూన్ పలుకుతూ మరొక విషయాన్ని ఇక్కడ తెలుపడమైనది. అదేమనగా ఇందులో ఉన్న కొన్ని ప్రత్యేకతల దృష్ట్యా దేవదూతలు కూడ ఈ గ్రంథాన్ని కాపాడలేక పోవచ్చును. అందుకే అల్లాహ్ తాలా ఈ పవిత్ర గ్రంథ రక్షణను తన బాధ్యతగా తీసుకున్నాడు. అన్ని వస్తువులను దేవదూతలు కాపాడుతుంటాయి. కాని అల్లాహ్ తాలా ప్రత్యక్షముగా రక్షించడంలో కూడ ఒక ప్రాధాన్యత గలదు. ఆ ప్రాధాన్యత ఏమిటనగా పవిత్ర ఖుర్‌ఆన్ ఇతర గ్రంథాలన్నింటి కన్న ప్రత్యేకమైనదని తెల్పడం జరుగుతుంది.

(తఫ్సీరే కబీర్ సంపుటి 5, పుట 14, ప్రచురణ ఖాదియాన్ 2010).

**సయ్యిద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 12 ఫిబ్రవరి 2016 (12 తబ్లిఘ్ 1395 హి.షు) తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్, లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్‌హు తమ అనేక ఖుత్బాలలో, ఉపన్యాసములలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ప్రస్తావించిన పలు గుణపాఠము గల విషయములు, కథలను ప్రస్తావించినారు. వివిధ సమయములలో వీటిని నేను ప్రస్తావించినాను, నేడు కూడ కొన్నిటిని ప్రస్తావింతును.

అల్లాహ్ తఆలా తన వైపు నుండి ఒకరిని నియమించినప్పుడు లేదా సందేశహరులను పంపినప్పుడు వారికి సహకరించును, సహాయ మందించుననే ఆంశంను హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్‌హు ఒక జుమా ప్రసంగంలో ప్రస్తావించినారు. సత్యమును బహిర్గత పరచుటకు, ప్రపంచములోని అధిక జనాభాను వారి నేరముల వలన శిక్షించదలచినచో శిక్షించుటకు సంశయించడు. వారిని తప్పక శిక్షించును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఈ విషయంపై తెలిపిన ఒక కథను ప్రస్తావించుచు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర.అ) ఇట్లనిరి. బాల్యములో మాకు కథలు వినాలనే ఉత్సాహము అధికముగా ఉండేది. మేము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారిని కోరగా గుణపాఠము కలిగింపజేసే కథలు మాకు వినిపించేవారు. ( ఈ ఆంశంను తెలుపుచు మరల వారు (ర.అ) ఇట్లనిరి) అలా వారు (అ.స) వినిపించిన కథలలో ఒకకథ నేటికి నాకు గుర్తున్నది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు వినిపించిన ఆ కథ ఇలా కలదు. హజ్రత్ నూహ్ అలైహిస్సలాం గారి కాలంలో ప్రజలు చాలా చెడిపోయినందున, పాపములు అధికముగా చేసినందున తూఫాన్ వచ్చినది. ఆ కథ ప్రకారం ఒక పర్వతపు శిఖరంపై ఒక వృక్షము ఉండెను, ఆ వృక్షపు గూటిలో ఒక పక్షిపిల్ల గలదు. ఆ పక్షిపిల్ల తల్లి ఎక్కడికో వెళ్ళితిరిగి రాలేకపోయనది. బహుశా అది మరణించినదో. లేదా మరేదైన కారణంతో రాలేకపోయెను. కొన్ని రోజులు గడిచిన పిమ్మట ఆ పక్షిపిల్లకు దాహం వేసెను. దాహం వలన అది తల్లడిల్లి పోయినది. చివరికి ఆ దప్పికను తట్టుకోలేక తన నోటిని తెరువసాగెను. ఆ పక్షిపిల్ల బాధను చూసిన దేవుడు వెంటనే తన దూతలతో మీరు ఆ పర్వతపు శిఖరంపై గల వృక్షముపు గూటిలోని ఆ పక్షిపిల్లకు నీరు అందునంత ఎత్తుకు చేరు విధముగా భూమిపై వర్షమును కురిపించుమని ఆదేశించెను. ఆ ఆదేశమును విన్న దైవదూతలు ఓ అల్లాహ్! అచటి వరకు నీరు చేరునంతగా వర్షింప జేసినచో ప్రపంచమంతయు మునిగిపోవునని వేడుకొనిరి. అందుకు అల్లాహ్ తాలా మరేమి పర్వాలేదు, నాదృష్ఠిలో ప్రపంచీకులకు ఈ పక్షిపిల్లకు ఉన్నంత ప్రాధాన్యత కూడ లేదని తెలిపెను.

(సేకరణ: ఖుత్బాతే మహమూద్ సంపుటి 17, పుట 678-679)

వాస్తవానికి ఇదొక కథ. కాని సత్యము, సన్మార్గముపై లేని ప్రపంచమంతయు కలిసి కూడ అల్లాహ్ తఆలా దృష్టిలో ఆ పక్షిపిల్లకు గల విలువకు సమానము కాదనే గుణపాఠము ఇందులో గలదు.

సత్యముపై నిలువవలెనని మనము ఈ కథతో గుణపాఠము నేర్చుకొందుము. ప్రపంచముపై ధర్మమునకు ప్రాధాన్యత ఇచ్చెదము, తమలోని దుష్టత్వములను దూరము చేసుకొందుము, సత్కార్యములను కొనసాగించెదమని మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించినందున మనలను మనము పరిశీలించుకోవలయును. కాని కాలము గడుచుచున్న కొద్ది తమ స్థితిలో ప్రగతి బదులు క్షీణత వచ్చుచున్నచో, మన స్థితి దిగజారుచున్నచో మనము మన ఉద్ధేశముతో దూరము పోవుచున్నాము. అప్పుడు అల్లాహ్ తఆలా కూడ మనలను పట్టించుకోడు.

ప్రపంచ పరిస్థితులు నానాటికి ఏవిధముగా మారుచున్నవో మనకు తెలియనిది కాదు. అనేక దేశాలలో ఇటు ప్రజలు, అటు ప్రభుత్వాలు పరస్పరం హక్కులను చెల్లించుకోవడం లేదు. అల్లకల్లోల స్థితులు గలవు. ఈ అల్లకల్లోల స్థితులు బహిర్గతం కాని దేశాలలో లేదా చాలా భయానక స్థితిలేని ప్రాంతాలలో కూడ ప్రజలు అల్లాహ్ నుండి దూరమైపోవుచు, అల్లాహ్ ఆదేశాలకు భిన్నంగా అతనిని దూషించుచు, చెడుగా మాట్లాడుచు, అతనిని హేళన చేయుటకు ప్రయత్నించుచున్నారు. అచటి మురికి కూపంలో ఎంతగా మునిగిపోయారనగా, వ్యక్తిత్వంకు భిన్నమైన పనులకు కూడ చట్ట బద్దత కల్పించుతు వాటిని ఆచరింప జేయుచున్నారు. ఒక విధముగా చెప్పదలచినచో చెడు పనులు చేయనివారే చట్టం దృష్ఠిలో దోషులు. ఈ భూకంపములు, తూఫాన్, అల్లర్లు, విపరీత వర్షములకు కారణము పాపములు అధికమగుటయే. ఇది కేవలం అల్లాహ్ తఆలా జారీ చేయుచున్న హెచ్చరిక మాత్రమే. అల్లాహ్ తఆలా హెచ్చరించుచున్నాడు. ప్రపంచమును చైతన్యపరచుట, తమను సంస్కరించుకొననిచో అల్లాహ్ తఆలా ప్రపంచములో ఘోర విపత్తును సృష్టించవచ్చునని తెలుపుట అహ్మదీయుల ప్రాథిమిక బాధ్యత. అల్లాహ్ తాలా ప్రపంచీకులకు తెలివిని ప్రసాధించుగాక!

నేడు మనము చూచుచున్న విషయాలలో ప్రధానమైన ఆంశం, ఎల్లప్పుడు చర్చకు వచ్చు విషయం ఏమనగా ప్రపంచములో తమ హక్కులను పొందుటకు మాత్రమే మాట్లాడుదురు. దానితో ఇతరులకు ఎంత నష్టము కలుగునో చూడరు. ఒక స్వచ్ఛమైన ముస్లిం ఇట్టి విషయంలో ఏవిధముగా నడుచుకొనవలయునో మార్గదర్శనంను సూచించు ఒక అద్భుత ఉదాహారణను మీముందు ప్రస్థావించెదను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వినిపించిన మరో కథను హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర.అ) ఇలా వినిపించిరి: ఒక అనుచరుడు తన గుర్రమును మరోక అనుచరునికి విక్రయించుటకు తీసుకవచ్చెను. దాని వెల సుమారు రెండు వందలని తెలిపెను. అందుకు రెండవ అనుచరుడు నీవు తెలిపిన వెలకు నేను నీ గుర్రమును ఖరీదు చేయలేను, ఎందుకనగా నీ గుర్రము వెల నీవు చెప్పినదానికి రెండు రెట్లు అధికముగా ఉండుననెను. మరల బహుశా నీకు గుర్రము వెల తెలియదు కావచ్చును అనెను. అయినకూడ ఆ గుర్రపు యజమాని అంత పెద్దమొత్తంను తీసుకొనుటకు నిరాకరించెను. పైగా నా గుర్రము అంతపెద్ద మొత్తంనకు వెల చేయదని తెలసి నేను ఎలా తీసుకోగలనని తెలపెను. ఈ విధముగా వారిరువురిలో మాట మంతి కొనసాగుచుండెను. చివరికి మూడవ వ్యక్తి ద్వారా వెల నిర్ధారించుకొనిరి. ఆ ఇరువురు అనుచరులు అనుసరించినది నిజమైన ఇస్లాం భోధన. ప్రతి వ్యక్తి తన హక్కు తీసుకునే బదులు ఇతరుల హక్కులను చెల్లించు, స్థాపించుటకు ప్రయత్నించవలెనని ఇస్లాం ఆదేశించుచున్నది.( హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) ఈ కథను వినుపించుచున్న రోజులలో ధర్నాలు కొనసాగుచుండెను) ఏరోజున ఈ భోధనలపై అమలు జరుగునో ఆ రోజున ఈ దర్నాలన్నియు అంతమవును. కాని ఏవ్యక్తి అయిన తన హక్కును కొరుచున్నచో, అతను ఆ హక్కుకు అర్హుడైనచో దానిని నెరవేర్చడము అతి చిన్న సత్కార్యముగా భావించబడును. చాలా కాలం నుండి మనము ఇతరుల హక్కులను అనుభవించడం, వాటి నుండి ప్రయోజనం పొందడము అనునది ఇస్లామేతర భోధన. అంతేగాక ఇతరుల హక్కులను మనహక్కుగా భావించుకొను అలవాటు మనలో కలదు, కావున మనము ఇతరుల హక్కులను చెల్లించడం లేదు.

(సేకరణ: ఖుత్బాతే మహమూద్, సంపుటి 17. పుట 137) ఇది చాలా చెడు అలవాటు మరియు ఇస్లాం భోధనలకు విరుద్ధమైనది.

ఉదాహరణకు నేడు అభివృద్ధి చెందుచున్న దేశాలలో ఆలోచించకుండ ధర్నాలు చేయు అవకాశంను కల్పించడం జరిగినది. ఆ ధర్నాలకు హద్దులు కూడ నిర్ణయించలేదు. నేడు యు,కే వంటి దేశాలలో జూనియర్ డాక్టర్లు ధర్నాలు చేయుచున్నారు. వీటివలన రోగులు కలత చెందుచున్నారు. తమ హక్కులను నెరవేర్చుకునే ప్రయత్నంలో వైద్యం చేయకుండానే రోగుల హక్కులను కాల రాయడమే గాక, వారి జీవితాలతో ఆడుకొనుచున్నారు. ఈ సారి సాగిన జపాన్ పర్యటనలో చాలా మంచి స్వభావికులైన ఒక క్రైస్తవ పాద్రి శాంతికి అసలు నిర్వచనమేమిటి ? దానిని ఎలా స్థాపించగలము?. శాంతికి అసలు నిర్వచనమేమిటో నేటి వరకు నాకు సరియైన సమాధానము లభించలేదు, అని ప్రశ్నించిన విషయం నాకు గుర్తున్నది. నేనింతకు ముందే దీని సమాధనమును ఇచ్చితిని. ఈ విషయంలో "తాము కోరుకొనునదే ఇతరులకు కోరుకొనుమని " ఇస్లాం తెలుపుచున్నదని, అలా చేసినప్పుడు ఒకరు మరొకరి హక్కులను స్థాపించిన వారగుదురు. హక్కులను స్థాపించినప్పుడు శాంతి ఏర్పడును. పరస్పరము శాంతి సందేశము కూడ పంపువారగుదురని నేను వారికి సమాదానం ఇచ్చితిని. అప్పుడు ఆ ఫాద్రి ఈ నిర్వచనమును నేను మొదటి సారి విన్నాను. నాకు చాలా నచ్చినదని తెలిపెను.

కావున నేడు ఇస్లాం మాత్రమే వ్యవహారము లన్నింటికి సరైన మార్గమును సూచించును. కాని దానిని ఆచరణాత్మకంగా చూపకుండ ప్రపంచమును మనవైపు మరల్చుకోలేము. మనము ఇతరుల హక్కులను తీసుకోవడంను వీడడమే గాకుండ శాంతిని స్థాపించుటకు మనము మన హక్కులను కూడ త్యాగము చేయవలసి వచ్చినచో త్యాగము చేసినప్పుడే శాంతి స్థాపితమగును. మన హక్కులను వీడడంలో

మనకు ఎలాంటి నష్టము కలుగదు. ఎందుకనగా ఒక సమాజంలో ఇరువైపుల నుండి పరస్పరం హక్కులను చెల్లించుటకు ప్రయత్నములు కొనసాగుచున్నచోఒకవేళ రెండవ వ్యక్తి విశ్వాసుడైనచో అతడు ఏనాడు అన్యాయంగా ఇతరుల హక్కులను ఆశించడు. ఎప్పుడైతే ఈ మార్పు సంభవించునో అప్పుడు ఇతరుల హక్కులను ఏ ఒక్కరు ఆశించరు. కాని బాధ కరమైన విషయం ఏమిటనగా కొన్ని సార్లు మన జమాఅత్ లోని వారు కూడ తమ సోదరుల హక్కులను హరించివేసినట్లు లేదా తమ బంధువుల హక్కులను హరించివేసినట్లు మన ఖజాలో కూడ పిర్యాదులు అందుచున్నాయి. ఒకవేళ మనము ఈ ఇస్లాం భోధనలపై ఆచరించినచో ఖజాలోని అనేక సమస్యలకు పరిష్కార మార్గం లభించును.

తగాదాలను రూపుమాపడం కొరకు ఇస్లాం భోధనలు మనకు ఏమి నేర్పుచున్నవి, మరియు అనుచరుల నడవడిక ఏవిధముగా నున్నదని మనము చూసినచో మనకు హదీసుల ద్వారా అనేక విషయములు తెలియును. ఒకసారి హజ్రత్ ఇమామ్ హసన్ (ర.అ) మరియు ఇమామ్ హుస్సైన్ (ర.అ) మధ్య ఏదో తగాద తలెత్తెను. సోదరుల మధ్య అప్పుడప్పుడు చిన్న చిన్న తగాదలు జరుగుతుంటాయి. వాధనలు జరుగుతుంటాయి. హజ్రత్ ఇమామ్ హసన్ (ర.అ) వ్యక్తిత్వం చాలా సున్నితమైనది, నెమ్మదస్తులు, కాని హజ్రత్ ఇమామ్ హుస్సైన్ (ర.అ) వ్యక్తిత్వం ఉద్రేకమైనది, వారి మధ్య జగడం జరిగిన సందర్భములో హజ్రత్ ఇమామ్ హుస్సైన్ అధికంగా కఠినత్వంను ప్రదర్శించిరి. అయిన కూడ హజ్రత్ ఇమామ్ హసన్ (ర.అ) సహనంను, ఓర్పును వహించిరి. ఆ తగాద సమయంలో ఇతర అనుచరులు కూడ అచట ఉండిరి. తగాద ముగిసిన తదుపరి రోజు హజ్రత్ ఇమామ్ హసన్ ( ర.అ) తొందర తొందరగా ఎటో వెళ్ళు చుండగా ఒక వ్యక్తి చూసి మీరు ఎక్కడికి వెళ్ళుచున్నారని వారిని అడిగెను. అప్పుడు హజ్రత్ ఇమామ్ హసన్ (ర.అ) నేను హుస్సైన్‌ను క్షమాపణలు అడుగుటకు వెళ్ళుచున్నాని తెల్పిరి. అందుకు ఆ వ్యక్తి నీవు క్షమాపణ అడగడం ఏమిటి? నిన్న తగాద జరుగుచున్న సమయంలో నేను కూడ అక్కడే ఉన్నాను, అంతేగాక హుస్సైన్‌యే మీతో కఠనంగా వ్యవహరించడాన్ని మేమందరం చూసినాము. కావున వారే మిమ్ములను క్షమాపణ అడుగవలయును. మీరు వారిని క్షమాపణ అడుగకూడదనెను. అందుకు హజ్రత్ ఇమామ్ హసన్ (ర.అ) మీరు చెప్పినది కూడ నిజమే కాని ఎప్పుడైన ఇరువురు వ్యక్తులు తగువులాడుకున్న పిదప వారిరువురిలో ఏవరైతే ముందుగా సందిచేసుకొనునో వారు రెండొ వ్యక్తి కన్న 500 సంవత్సరములు ముందుగా స్వర్గములో ప్రవేశించెదరని హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పినట్లు నాకు ఒక అనుచరుడు వివరించెను. కావున ఈ విషయమును వినడంతోనే నా హృదయంలో కల్గిన ఆలోచన ఏమనగా నేను నిన్న హజ్రత్ హుస్సైన్ నుండి కఠినత్వంను సహించినాను, అంతేగాక వారు నాతో దుర్భషలాడిరి. ఇలాంటి పరిస్థితులలో ఒకవేళ హుస్సైన్ క్షమించమని నావద్దకు వచ్చినచో, వారే ముందుగా సంది కుదుర్చుకున్నచో, నేను ఇరు లోకములలో నష్టపోవుదును. ఈ లోకములో కూడ నేను కఠినత్వంను సహించాను, పరలోకములో కూడ వెనుకంజలో ఉండెదను. అందుకే నేను తీసుకున్న నిర్ణయము ఏమనగా నాపై కఠినత్వం ప్రదర్శించినచో ప్రదర్శించని, కాని నేను ఇప్పుడు వారికన్న ముందే క్షమాపణ కోరుకొని వారికన్న 500 సంవత్సరములు ముందుగానే స్వర్గములో ప్రవేశించ దలుచుకున్నాను. అందుకే నేను వడి వడిగా క్షమాపణ కొరుటకు వెళ్ళ చున్నాని సమాధానం ఇచ్చిరి.

( సేకరణ: అల్ ఫజల్ మే23,1944, పుట 4. కాలం 2-3, సంపుటి 32, సంఖ్య 119) ఈ ఇస్లాం భోధనలను మనము ఆచరించుటకు ప్రయత్నించ వలెయును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి వద్ద వినిన మరోక వినోద కథను వినిపించుతు హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) ఇలా తెల్పిరి: బహుశా ఇది హరీరి (ఇది ఒక అరబి పుస్తకము పేరు) లోని కథ, ఒక అతిథి స్నానము చేయుటకు ఒక స్నానవాటిక వద్దకు వెళ్ళను, ఆ స్నానవాటిక యజమాని దాని చుట్టు సేవకులను నియమించెను. కొన్ని దేశాలలో స్నాన వాటికలు ఉండును, వాటికి సేవకులను నియమించెదరు, వారు అతిథులకు స్నానములు చేయించెదరు, శరీరమునకు మెరుగులు పెట్టెదరు. అనుకోకుండ ఒక రోజు ఒక అతిథి వచ్చెను, కాని ఆ సమయంలో యజమాని లేకుండెను. ఆ అతిథి స్నానము చేయుటకు స్నానవాటిక లో ప్రవేశించగానే సేవకులందరు వచ్చి ఆ అతిథిని అతుకుపోయిరి. సాధారణంగా తలను సునాయసంగా రుద్దవచ్చును, కావున అందరు తలను పట్టుకొనిరి, వారిలో ఒకరు ఇది నా తల అని అనగా, మరొకరు ఇది నా తల అని అనుకొనసాగిరి. వారి ఈ మంతనాలు పెరిగి ఘర్షణకు దారి తీసెను. చివరికి పరస్పరం కత్తులతో గాయ పర్చుకొనిరి. కలకలము రేగటంతో పోలిసులు రంగ ప్రవేశం చేసిరి. సమస్యను కోర్టుకు తీసుకవెళ్ళిరి, కోర్టులో కూడ ఒక సేవకుడు ఇది నా తలయే అని వాదించగా మరొక సేవకుడు ఇది నా తలయే అని వాదించెను, చివరికి న్యాయ మూర్తి స్నానము చేయు అతిథిని అడుగగా ఆ అతిథి అయ్యా! వీరివురికి తలలేదు, వీరు మూర్ఖులు, వీరి మాటలకు నాకు ఎలాంటి ఆశ్చర్యం కలుగడం లేదు, కాని మీరు కూడ ఈ తల ఏవరిదని అడుగుచున్నందుకే నాకు ఆశ్చర్యము కలుగుతున్నది. వాస్తవానికి ఈ తల అతనిది కాదు, ఇతనిది కాదు, కేవలం అది నా తల మాత్రమే.

ప్రపంచపు తగాదలన్నియు ఈ విధముగ మూర్ఖంగానే ఉండునని తెల్పడం కొరకే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ వినోద కథను వినిపించిరి. ఇది నాది, అది నీది, సేవకులకు ఏమియు ఉండదు. ఒక స్వచ్ఛమైన ముసల్మాను లక్షణం గూర్చి ఇచట పెర్కొనడం జరిగినది. ఎప్పుడైతే తనకు తాను నేను దైవ దాసున్ని అని ఒక వ్యక్తి ప్రకటించు కొన్నప్పుడు అప్పుడు అతనికి తనదంటు ఏమియు ఉండదని దాని అర్ధం. స్వచ్ఛమైన దైవదాసుడు ఏనాడు ఇది నీది, అది నాది అని సంభాషించడు. అతడు దైవ దాసుడు, ఎప్పుడైతే అతడు దైవ దాసుడనని తెలుపుకొనునో, అనాటి నుండి అతనిదంటు ఏమియు యుండదు, అంతా దైవమునకు చెందినదై యుండును. స్వచ్ఛమైన విశ్వాసుడిగా మార్పు చెందిన తరువాత ప్రతి ఒక్కటి దైవానిదే అని సంభాషించును. ఈ స్థాయికి చేరుకున్న తరువాత నీది, నాది అనే ప్రశ్నయే తలెత్తదు అనే కోణంలో ఈ సంఘటనను వినిపించడం జరిగినది.

హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) మరల ఇలా తెల్పిరి: పవిత్ర ఖుర్‌ఆన్‌ను పఠించి చూడుము. అందులో హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లంనకు "అబ్దుల్లాహ్" దైవ దాసుడనే నామకరణం చేయడమైనది. "లమ్మా ఖామా అబ్దుల్లాహ్" అనగా మనము దేవుని దాసులమైనప్పుడు మనదంటు ఏమియు ఉండదు. సర్వస్వమంతయు దేవునికే చెందినది. అందువలనే పవిత్ర ఖుర్‌ఆన్‌లో మేము విశ్వాసుల నుండి ధనము, ప్రాణమును తీసుకొందుము అని విపులీకరించి తెలుపడమైనది. బందు మిత్రులు, స్నేహితులందరు ప్రాణపు కోవలోకే వచ్చును. మిగిలిన సంపధంతయు ధనపు కోవలోకి వచ్చును. మానవుడు ఈ రెండింటికే యజమానిగా ఉండును. కాని విశ్వాసుల నుండి ఈ రెండింటినే మేము తీసుకొన్నామని అల్లాహ్ తాలా ఖుర్‌ఆన్ షరీఫ్‌లో తెలుపుచున్నాడు. మేము వారి ప్రాణమును కూడ తీసుకున్నాము, వారి ధనమును కూడ తీసుకున్నాము. మీరు ఇది నాది, అది నీది అని తగువులాడు కోకూడదని మేము వాటిని తీసుకున్నామని, మీరు తగువులాడు కోకూడదని దాని భావం. ఇచట నీది, నాది అనే ప్రశ్నయే తలెత్తకూడదు. నీవు నీ గమ్యస్థానంను చేరుకొనుటకు ప్రయత్నమును కొనసాగించుము. అతనిని ఎందుకు అధ్యక్షున్ని చేశారనే ప్రశ్నలను వదిలి వేయుము. ( ఇచట ఎన్నికల అంశం, అధికారుల అంశంలు వచ్చినవి, మరికొందరు మీరు అతనిని నమాజ్ చేయించుటకు ఎందుకు నియమించారు, మేము వారి వెనుక నమాజ్ సలుపము అని తగువులాడెదరు.) మరికొందరు అతనిని ఎందుకు అధ్యక్షులుగా నియమించారు. ఇతనిని ఎందుకు నియమించలేదని, లేదా ఎప్పటి వరకైతే మీరు ఫలాన వ్యక్తిని ఇమాముస్సలాత్‌గా నియమించరో అప్పటి వరకు మేము అతని వెనుక నమాజ్ సలుపము అని అంటూ ఉంటారు.

( సేకరణ: ఖత్బాతే మహమూద్ సంపుటి 16, పుట 270-271)




**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

ఈ విషయాలన్నియు కేవలం ఆలకించడం కొసం కాదు. మరికొందరు బహుశా ఇలాంటి వారందరు హ్రజత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) కాలంలో ఉండేవారని భావించుకొందును. కాని నేడు కూడ ఇలాంటి పిర్యాదులు అందుచున్నాయి. వారి కాలంలో హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరవర్గం ఒకటి ఉండేది. అట్టి జగడపు స్వభావం గలవారిని సంస్కరించేవారు. కాని మనము ప్రవక్తృత్వ కాలము నుండి దూరము పోవుచున్నాము. ఇక ముందు కూడ దూరము వెళ్లెదము. కావున ఈ కాలంలోనే మనము ఇటువైపు దృష్టిని సారించవలయును. మనము చాలా జాగ్రతలను తీసుకొనవలయునని గతంలో కూడ నేను సూచించినాను. మనము ఏవిధముగా దైవ దాసుని హక్కును చెల్లించగలమో, మనము ఏవిధముగా మన అహంకారము, మొండితనమును వీడగలమో, మరియు మనము ఏవిధముగా అల్లాహ్ తఆలా ప్రీతిని పొందుటకు ప్రయత్నములను కొనసాగించగలమో అవగాహన కల్పించు ప్రణాళికలను రూపొందించుకోవలసిన అవసరం గతంలో కన్న నేడే అధికంగా గలదు. ఎన్నికల సమయంలో కూడ ఇలాంటి సమస్యలు తెలెత్తును. కొన్ని సందర్భాలలో అధిక ఓట్లు పొందిన వ్యక్తికి బదులు ఇతరులను నియమించినచో ఇలాంటి సమస్యలు అధికమై లేఖలు వ్రాస్తూ ఉంటారు. ఈ సం॥ కూడ ఎన్నికల సంవత్సరము. జమాఅత్ పరంగా ఈ సం॥ ఎన్నికలు జరుగును. కావున ఈ విధమైన స్వభావం గలవారు తమ ఆలోచనలను సంస్కరించుకోవలసిన అవసరమున్నది. దు:ఆ చేసిన తరువాత సంబంధ భాంధవ్యాలను, బంధు ప్రీతిని వీడి తమ ఓటు హక్కును సరియైన విధానంలో ఉపయోగించు కొనవలయును, ఓటు ద్వారా తమ అభిప్రాయంను తెలుపవలెయును. అనంతరం వెలువడిన తీర్పును ఆమోదించవలెయును. తమ వ్యక్తిగత విషయములను పూర్తిగా వీడి ఓటు వేయవలెను. ఉపశాఖలలో కూడ ఇలాంటి సమస్యలు తలెత్తుచున్నవి. రెండు మూడు రోజుల క్రితం ఒక దేశంలో మహిళ మండలికి సంబంధించిన ఎన్నికలు జరిగినవి. ఫలానా వ్యక్తిని ఎందుకు నియమించినారు, ఫలానా వ్యక్తిని ఎందుకు నియమించలేదని, ఆమె ఇటువంటది, అటు వంటిదని నాకు ఒక లేఖ వచ్చినది. కావున ఇటువంటి మూర్ఖత్వపు ఆలోచనల నుండి దూరముండవలెను. ఎవరిని నియమించిన, ఎంత కాలము కొరకు నియమించినా అప్పటి వరకు వారికి పూర్తిగా సహాకారమందించవలెను.

హ్రజత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) మరొక విషయమును ఇట్లు ప్రస్తావించిరి. ఆ విషయం ఏమనగా విశ్వాసులు దృఢ సంకల్పముతో ప్రయత్నించి, దానిని చివరి వరకు చేర్చవలెను. పూర్తిగా ఇతరులపై ఆధారపడే బదులు అధికారులైనను, పదవిదారులైనను కేవలము తమ సిబ్బందిపై ఆధారపడకూండ స్వయముగా పర్యవేక్షించవలెను. Involve అగుటకు ప్రయత్నించవలెను. అప్పుడే సరియైన రీతిలో పని పూర్తి అగును.

హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వినిపించిన మరో కథనమును హ్రజత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) ఇలా వివరించిరి. ఒక ధనవంతునికి ఒక ధర్మసత్రం ఉండేది. ప్రతి రోజు ఆ సత్రం నుండి అనేక సంఖ్యలో అన్నార్తులు భోజనం చేసేవారు. కాని నియమావళిని సరిగా పాటించనందున అచట అస్థవ్యస్థత అధికంగా ఉండేది. అతను ధనవంతుడైనను అతనిలో పర్యవేక్షణ ధక్షత లేకుండెను. పర్యవేక్షణ వైపు శ్రద్ధకూడ లేకుండెను. సేవకులందరు కృతఘ్నులు, కుటిల స్వభావం గలవారు. సరుకులు తెచ్చు వారిలో కొందరు అధిక ధరలకు తక్కువ సరుకులు తెచ్చేవారు. మరికొందరు వంటవారు వాటిలో నుండి కొంత సరుకును తమ గృహాలకు తీసుకవెళ్ళేవారు. వంటలు వడ్డించేవారిలో కొందరు తామే స్వయంగా భుజించేవారు , మరియు తమ బంధు మిత్రులకు కూడ వడ్డించేవారు. మరికొంత భోజనంను వారు అటు ఇటు చేసి వృధా చేసేవారు. అదే విధముగా గోధాముకు చెందినవారు గోధాముల ద్వారాలను రాత్రి వేళలో కూడ తెరచి ఉంచేవారు. అందుకే రాత్రి వేళలో కుక్కలు, నక్కలు వచ్చి గోధాములోని సరుకులు తినేవి, వృదా చేసేవి. ఫలితంగా ఆ ధనవంతుడు చాలా అప్పుల పాలైనాడు. 20 సంవత్సరముల అస్థవ్యస్థత తరువాత మీరు అప్పుల భారిన పడినారని వారికి తెలుపడం జరిగినది. ఆ ధనవంతునిలో దాతృత్వము ఉన్నందున అతడు ఆ ధర్మ సత్రంను మూసివేయుటకు వెనుకంజ వేసెను. కాని అప్పులను చెల్లించవలెననే తపన కూడ వారిలో ఉండెను. అందుకొరకు అతను తన మిత్రులందరిని సమావేశపర్చి నేను ఈ విధముగా అప్పుల భారిన పడినాను . నా ధోషాన్ని ఏ ఒక్కరు కూడ చూపలేదు, నాకు సలహాలు ఇవ్వలేదని విచారం వ్యక్తపర్చెను. అందుకు అతని మిత్రులు గోధాముకు తలుపులు లేనందున రాత్రింభవళ్ళు కుక్కలు, నక్కలు వచ్చి సరుకులను వృధా చేసేవి, కావున వెంటనే తలుపులు భిగించినచో సరకులను కాపాడు కోవచ్చునని సలహానిచ్చిరి. అప్పుడు ఆ ధనికుడు తలుపులు భిగించమని ఆదేశించగా తలుపులు భిగించడమైనది. కథలలో ఇది ఒక కథ, కావున కథలలో కుక్కలు, నక్కలు ఇతర జంతువులన్నియు మాట్లాడుతుంటాయి. హ్రజత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) తన ప్రస్థావనను కొనసాగించుతు మరల ఇలా తెల్పిరి: రాత్రి వేళలో కుక్కలు. నక్కలు తమ అలవాటు ప్రకారం గోధాముకు చేరుకొనగా, గోధాముకు తలుపులు భిగించి ఉండడంను చూసి గోల చేయడం ప్రారంభించాయి. వారి గోలకు ఒక వృద్ధ నక్క లేదా కుక్క అచటికి చేరుకొని మీరెందుకు గోల చేయుచున్నరని అడుగగా, మిగిలిన జంతువులన్నియు గోధామునకు తలుపులు భిగించినారు, మన ప్రాంత కుక్కలు, నక్కలన్నియు ఈ గోధాము నుండే తమ తమ ఆకలిని తీర్చుకొనేవి, ఇప్పుడు మేము ఎక్కడి నుండి మా ఆకలిని తీర్చుకొనవలెనని తమ గోడును వెల్లబుచ్చెను. అందుకు ఆ వృద్ధ జంతువు మీరు అనవసరంగా భయపడుచు, గోల చేయుచు సమయాన్ని వృదా చేయుచున్నారు. 20 సంవత్సరముల నుండి తన ధనాన్ని కొల్లగొట్టుచున్న నిమ్మకు నీరెత్తనట్లుగా కూర్చోనియున్న ఆ వ్యక్తి గోధాముకు తలుపులు భిగించగానే వాటిని మూసివేయుచున్నారా? లేదా అని చూసుకొగలడా, కావున మీరు అధైర్య పడకుము అని వారికి నచ్చుజెప్పెను.

ఇది కథయే అయినను ఇందులో "ఒకవేళ ఇలా చేసినచో" లేదా ఇలా "చేసినచో" ల మధ్యగల వ్యత్యాసమును మనకు తెలుపుచున్నది. కుక్కలు, నక్కలు ఒక వేళతాను తలుపులు మూసివేసినచో మనము ఎక్కడి నుండి మన ఆకలిని తీర్చుకొందుమని గోల చేయుచుండగా, ఆ అనుభవం గల వృద్ధ జంతువు ఆ వ్యక్తి అనగా ఆ ధనికుడు అలా చేయలేడు, అటు వైపు అతను శ్రద్ధ చూపలేడని, మీరు అనవసరంగా కంగారు పడవద్దని వాటిని నచ్చుజెప్పుడం జరుగుచున్నది. ఈ కథను తెలుపుచు హ్రజత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) ఇట్లనిరి. మన జమాఅత్ సభ్యులు ఆశించనిచో ఏమియు జరగదు. కాని వారు ఆశించినచో పెద్ద పెద్ద కష్టతరమైన పనులు కూడ కొన్ని రోజులలో పూర్తి చేయుదురు.

మరల హ్రజత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) వారి బాల్యంలో వినిన కథలలో ప్రసిద్ధి చెందిన కథ అలా ఉద్దిన్ అద్భుత దీపం కథ అని, దానిని ఈ విధముగా తెల్పిరి: అలా ఉద్దిన్ ఒక బీధవ్యక్తి, అతనికి ఒక దీపం దొరికినది. అతను ఆ దీపంను రాసిన ప్రతిసారి ఒక భూతం ప్రత్యక్షమయ్యేది, ( ఈ కథ పిల్లల కొరకు కల్పించబడినది) ఆ భూతంనకు ఏ పని చెప్పిన అది క్షణాలలో ఆ పనిని చేసిపెట్టేది. ఉదాహారణకు ఆ భూతంను ఏదైన భవన నిర్మాణం చేయమని ఆదేశించినచో మనము చూస్తుండగానే అది భవనాన్ని నిర్మించేది. బాల్యంలో మేము అలా ఉద్దిన్ దీపంను నిజమైన అద్భుత శక్తులు గల దీపంగా భావించేవారము. అప్పుడు మాకు ఇంతటి జ్ఞానం లేకుండెను. కాని యవ్వనంలోకి అడుగుపెట్టగానే అది కేవలం కల్పితమైనదని, అది ఒక ఊహా భరితమైనదని భావించితిమి. దానిని కేవలం ఒక కథగానే చెప్పుకొంటిమి. కాని వృధ్ధాప్యంలోకి వచ్చినప్పుడు ఆ దీపం నిజంగా ఉన్నట్లు అనిపించుతుంది, ( వృధ్ధాప్యంలోకి రాగానే ఆ దీపం నిజంగా ఉండే ఉంటుందని హ్రజత్ ముస్లెహ్ మౌవూద్( ర.అ) తెలుపడం వలన ఇక్కడ కూర్చున్న వారు ఆశ్చర్యపోతున్నట్లు ఉన్నారు) అలా ఉద్దిన్ దీపం తప్పక ఉన్నది. కాని అది నూనేతో వెలుగు దీపం కాదు, అది కేవలం దృడ సంకల్పముతో వెలుగు దీపం. వాస్తవానికి దృడ సంకల్పం, పట్టుదల అనేవి దేవుని సుగుణాలలోనివి, కావున అల్లాహ్ తాలా

| పవిత్ర ఖుర్ఆన్ బోధనలు | ఓ జనులారా! మీ ప్రభువు నుండి మీ వద్దకు సత్యముతో ప్రవక్త వచ్చియున్నాడు. కనుక విశ్వసింపుడు. ఇది మీకు మంచిది. అయినను మీరు నిరాకరించినచో భూమ్యా కాశముల యందున్న దంతయు నిశ్చయముగా అల్లాహ్‌దే. (నిసా: 171). |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

| పవిత్ర ఖుర్ఆన్ బోధనలు | ముందు విశ్వసించి, తరువాత విశ్వానరహితులై, తిరిగి విశ్వసించి, మరల విశ్వాస రహితులై, విశ్వాసరాహిత్యమును పెంపొం దించుకొను వారిని నిశ్చయముగా అల్లావ్ ఎన్నడును క్షమించడు. వారికి నరియైన మార్గమును చూవడు. (నిసా: 138) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

ఏవరికైతే ఆ సుగుణాలను దీపంగా ప్రసాధించునో, వారు ఆ దీపంను కుదిపెదరు. ఎలాగైతే అల్లాహ్ తాలా “కున్” అనగానే అది తన పనిని తాను చేసుకుంటు పోతుందో, అలాగే అతనిని అనుసరించుచు, అతను నిర్ధేశించిన సూత్రాలను పాటించుచు, అతని ఆజ్ఞాలను శిరసావహించుచు, ( ఇవన్నియు నిబంధనలు) అతనిని వేడుకొనుచు, అతని సహాయంను ఆర్జించుచు, ఏ మానవుడైన “కున్” అని అదేశించినచో అది ఖచ్చితంగా నెరవేరును. మొత్తమునకు బాల్యంలో అలా ఉద్దిన్ దీపం కథకు అభిమానుల మైనాము, యుక్త వయస్సులో మా అలోచనలు తారుమారైనావి, కాని వృధ్ధాప్యంలో చాలా అనుభవం తరువాత అలా ఉద్దిన్ దీపం కథ నిజమైనదని విశ్వసించినాము. కాని దీనిని కేవలం ఒక ఉదాహారణ రూపంలో పేర్కొనడమైనది. అంతేగాని ఇక్కడ దీపం అనగా రాగితో తయారు చేసిన దీపం కాదు. అది ఇచట దృడ సంకల్పము మరియు పట్టుదలతో కూడిన దీపం. దానిని కుదిపినప్పుడు ఎంత పెద్ద పని అయిన కూడ క్షణాలలో జరుగుతుంది.

( సేకరణ: అల్ ఫజల్ , జనవరి 24, 1926 పుట 2-3, సంపుటి 51/ 16 సంచిక 20)

కావున మనలోని ప్రతి ఒక్కరు కేవలం ఆశించినచో వరకే ఉండకుండా ఆశించుట వరకు చేరవలెను. ఆశించడంతో పాటు తమ శక్తి సామార్థ్యములన్నింటిని గొట్టుకొని ఆ పనిని చేయవలెను, మరియు అల్లాహ్ తఆలాతో సహాయము ఆర్జించవలెను. కొందరు ఆశించే వారుందురు కాని కొన్ని సందర్భాలలో వారు ఆశించినా కూడ వారి పనులు పూర్తి కాజాలవు. అందుకు గల కారణం వారు మనస్ఫూర్తిగా కోరుకోకపోవడమే. అదియే గాక పైన పేర్కొనిన శక్తి సామార్థ్యములన్నియు వారిలో ఉండవు. ధృడ సంకల్పం ఉండదు. దైర్యం ఉండదు. శ్రమించలేరు. కేవలం మనసులోనే ఆశించుచు ఉంటారు.

ప్రత్యేకముగా నేను చూచిన దేమనగా నా వద్దకు చాలా మంది వచ్చి మేము నమాజులను క్రమం తప్పకుండా చదవాలని కోరినా చదవలేక పోవుచున్నాము, మా కొరకు దుఆ చేయగలరని అందురు. ఇతర పనులు కోరగానే చేయుదురు. కాని నమాజ్‌ను హృదయ పూర్వకముగా ఆశించరు. పూర్తి సామర్థ్యములను వినియోగించరు. అల్లాహ్ తఆలాతో సహాయము కోరరు. అందుకే నమాజులు అలవాటు పడవు. ఇటువంటివారు ఆశించుట కూడ ఆశించకపోవడంతో సమానమే. మానవుడు కోరినా చేయలేకపోవడం అసంభవం. వాస్తవానికి నమాజ్ వారి కొరకు ఒక అదనపు విషయము. ప్రపంచ పనికి మొదటి ప్రాధాన్యతను ఇత్తురు. ఇదొక తప్పుడు పద్ధతి. అందుకే దీనిని ఆచరించరు. మానవుడు కోరినా, గట్టి నిర్ణయము తీసుకున్నా, ధృఢ సంకల్పము చేసినా ఆ పని కాకపోవడం అసాధ్యము. ఇవి అలసత్వములు, నిర్లక్ష్యములు. అనవసరముగా దానికి ఆశ అను పేరు ఇచ్చెదరు.

మరో కథను వినిపించడానికి ముందు హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) తమ బాల్యపు ఒక ఘటణను తెలిపిరి: మేము బాల్యంలో ఒక కథను వినేవారము, ఆ కథను విని మేము నవ్వుకునేవారము, వాస్తవానికి అది నవ్వడంకు బదులు రోదించుటకు తయారు చేయడమైనది. ఆ కథలో నేటి ముసల్మానుల దీనస్థితిని పేర్కొనడం జరిగినది. కాని ఆ కథను తయారు చేసిన వారు కేవలం సూచన ప్రాయంగానే ముసల్మానుల దీనస్థితిని తెలుపడమైనది. తద్వారా మౌల్వీలు అతనిని వెంబడించకూడదని ఆ వ్యక్తి తలిచెను. ( ఒకవేళ ఏవరైన అహ్మది కూడ ఈ విధముగా ప్రవర్తించుచున్నచో వారు సంస్కరించు కొనవలెను) ఆ కథ ఏమిటనగా ఒక పని మనిషి సహేరి సమయంలో క్రమం తప్పకుండ నిద్ర లేచేది. కాని ఉపవాసం మాత్రం ఉండేది కాదు. బహుశా తమకు పనిలో సహాకరించుటకు నిద్రలేచుచున్నదని యజమానురాలు భావించినది. కాని ఆమే ఉపవాసం ఉండడం లేనందున అనవసరంగా ఆమేను ఎందుకు ఇబ్బందికి గురి చేయాలి, ఆ సమయపు పనిని నేనే స్వయంగా చేసుకొందునని ఆలోచించినది. కావున రెండు మూడు రోజుల తరువాత యజమానురాలు ఆ పని మనిషితో అమ్మాయి సహేరి సమయంలో నీవు మేల్కొవలసిన అవసరం లేదు. ఆ సమయపు పనిని మేమే స్వయంగా చేసుకొందుము, నీవు ఆ సమయంలో కష్టపడకుము అని తెలుపెను. ఈ విషయం వినిన వెంటనే ఆ పని మనిషి చాలా ఆశ్చర్యముతో తన యజమానిరాలు వైపు చూస్తు మీరు నాతో ఏమి అంటున్నారు. ఓ యజమానురాలా! నేను నమాజ్ చేయడంలేదు. ఉపవాసం ఉండడం లేదు. ఒకవేళ కనీసం నేను సహేరి కూడ భుజించనిచో నేను మార్గ భ్రష్టురాలిని అవుతానని చెప్పెను. వాస్తవానికి ముసల్మానుల దీనస్థితిని ఈ విధముగా చూపడం జరిగినది. ( లేదా ఇది నమాజ్ చేయనివారి దీనస్థితిని తలపించును) హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) మరల ఇలా తెల్పిరి: ఇతర పదాలలో ముసల్మానులను అభ్బాయిలు మీకు జుమతుల్ విదాతో ఏమి ప్రయేజనం, ఎందుకు మీపై భారంను వేసుకొనుచున్నారు, మిగిలిన జుమా నమాజులు చదువరు కావున ఈ జుమతుల్ విదా చదవకండిరా! అని అదేశించినచో, వారు ఆశ్చర్యముతో మీ ముఖములను చూస్తు ఇట్లనెదరు. సోదరా! మీరు ఏమి అంటున్నారు. ప్రతి రోజు నమాజుల కొరకు నేను మస్జద్‌కు రావడం లేదు, ఉపవాసములు ఉండడం లేదు, ఒకవేళ జుమతుల్ విదా కూడ నేను చదువనిచో నేను మార్గభ్రష్టున్ని కాగలను. కావున కేవలం ఒక సమయపు నమాజ్ కొరకు మస్జిద్‌కు విచ్చెసి భాధ్యతలన్నియు పూర్తి అయినాయి అనుకోవడం కూడ వినోధ భరితమైన చర్యయే అగును,

( సేకరణ: ఖుత్బాతే మహమూద్ సంపుటి 23, పుట 438-439)

కావున ఏవరైతే నమాజ్‌లు క్రమంగా సలుపుటకు శ్రద్దను కనబర్చరో వారందరు ఈ కోవకే చెందిన వారగుదురు. ఐదు పర్యాయములు నమాజ్ సలుపుట ప్రతి యువ, వివేకం కల్గిన ముసల్మానులపై విధిగావించ బడినది. పురుషులు మస్జిద్‌లో సామూహికంగా సలుపుటకు ఆదేశం గలదు. అందుకొరకు సదుపాయములు ఏర్పాటు చేసుకొనవలెను. అలా కానిచో మీరు వివేకులు కాదని ఒప్పుకొండి, లేదా మేము అవివేకులమని చెప్పుకోవడం మంచిది. ఈ రెండూ కాని పక్షములో సామూహిక ప్రార్ధనల కొరకు ప్రతి ఒక్కరు ప్రయత్నించాలి.


మరొక కథనమును తెలుపుచు హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) ఇట్లనిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో మేము స్వయముగా విన్నాము. ( వారి రచనలలో కూడ ఇది కలదు) ఒక రాజు లేదా ఒక అధికారి ఎక్కడికైనా వెళ్ళినప్పుడు అతని రక్షకుడు కూడ వెంట వెళ్ళును. వారివెంట యున్న వారికి లోనికి వెళ్ళుటకు అనుమతి తీసుకోవలసిన అవసరముండదు. నేడు కూడ చూడుము. మంత్రులు, ఇతరులు వస్తుంటారు. వారి ప్రోటోకాల్ అధికారులు లేదా రక్షకులు కూడ వారితో వెళ్ళుచు ఉంటారు. వారు కూడ వెంట వచ్చువారి కొరకు అనుమతి తీసుకోరు. ఉదాహారణకు ఒకవేళ వైస్రాయి గవర్నర్లను ఆహ్వానించినచో ( ఆ కాలంలో భారతదేశము మరియు పాకిస్తాన్ కలిసి ఉన్న సమయంలో ఆంగ్లేయులు అధికారంలో ఉండగా వైస్రాయి అనే అధికారి ఉండేవాడు) గవర్నర్ల రక్షకులు, మరియు వారి ఉద్యోగులందరు ఏలాంటి ఆహ్వానం లేకున్నను ఆ పార్టిలో పాల్గొందురు. అదేవిధముగా మీ స్థాయి ఎంత చిన్నదైనను, మీరు దేవదూతలతో సంబంధములు ఏర్పరచుకొన్నచో వారెక్కడికి పోయినను మీరక్కడికి పోవుదురు. (అల్లాహ్ తఆలాతో సంబంధము ఏర్పడినచో అతని దేవదూతలతో సంబంధము ఏర్పడును.) మీరు వారి రక్షకులలో, సేవకులలో చేరుదురు. వారు ప్రజల హృదయములు, మేదస్సులలో ప్రవేశించినచో మీరు ప్రవేశింతురు. అల్లాహ్ తఆలా మీ కొరకు ఏర్పరచిన ఈ గొప్ప శక్తిని అర్థము చేసుకొనుము. మీ ఆధ్యాత్మిక శక్తితో ఇది ముడిపడియున్నది. దానిని ధృఢపరచుటకు మీరు దేవదూతలతో అధిక సంబంధములు ఏర్పరచుకొనుము. తద్వారా మీరు ప్రజల హృదయముల వరకు చేరుదురు. ఒకవేళ మీరు ప్రజల హృదయముల వరకు చేరినచో ముసుగులన్ని దూరమగును. అల్లాహ్ తఆలా కాంతి ఎక్కడెక్కడికి చేరునో అక్కడక్కడికి మీరు కూడ చేరెదరు.

హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) జల్సాలో పాల్గొనుటకు వచ్చిన వారితో ఇలా ఉపదేశించిరి: మీరు మీ భాధ్యతలను గుర్తించుకోండి, ఏ ఉత్సాహంతో మీరు ఇక్కడికి చేరుకున్నారో అదే ఉత్సాహంతో మీ భాధ్యతను నెరవేర్చుటకు

**హదీస్ వాఖ్యములు**

**“ఎవరైతే నాకు సలాంలు పంపుతారో వారికి సమాధానం ఇవ్వడం కొరకు అల్లాహ్ తాలా నా ఆత్మను తిరిగి పంపిస్తాడు. తద్వారా నేను వారి సలాంకు ప్రతి సలాంను పంపగలను”**

దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)*



దుఆ ఆశించువారు: *SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)*

ప్రయత్నించుము. మల్లయుద్దము తిలకించుటకు వచ్చినవారి వలె మీరు వచ్చినట్లు కాకుండ అల్లాహ్ తాలాతో సంబంధమును ఏర్పర్చుకొనుము. అల్లాహ్ తాలాతో సంబంధము ఏర్పర్చుకొన్నచో అతని దూతలతో సంబంధమును ఏర్పడును. ప్రజల మేదస్సులో ఆధ్యాత్మికత తన ప్రభావంను చూపినప్పుడు మీ కార్యములు కూడ దైవదూతలు చేస్తూ ఉంటాయి. ఎక్కడి వరకు అవి చేరునో అక్కడి వరకు మీ పేరును వ్యాపింపజేయును. ఎందుకనగా మీ సంకల్పం పవిత్రమైనది. మీ ఆధ్యాత్మికత వృద్ధి చెందుచున్నది. మీరు అల్లాహ్ కొరకు పనులు చేయుచున్నారు.

( సేకరణ: అల్ ఫజల్ జనవరి9, 1955 పుట 3, సంపుటి 9/44 సంచిక 8)

కావున ఈ ప్రాథిమిక సూత్రాలను ఎల్లప్పుడు గుర్తుంచుకొనుము. జల్స లేదా ఇజ్తిమా సందర్భమున ఒక్క చోటకు చేరినప్పుడు, ఆధ్యాత్మికత ప్రగతి కొరకు సమావేశమైనప్పుడు దానిని పొందుటకు కృషి చేయవలెను. తమ సమావేశములను తాత్కాలిక ఆధ్యాత్మిక సమావేశములుగా మార్చకుము. ఆధ్యాత్మిక ప్రభావములు శాశ్వతముగా ఉండునట్లు చూసుకొనుము. తద్వారా దేవదూతలు కూడ మనకు సహకరించు వారగుదురు. మనము ఏచోటనైన ఏదేని కార్యము కొరకు ప్రయత్నించినచో అచట దేవదూతలు ప్రవేశించి తమ ప్రభావంను చూపించుచు మన ప్రయత్నములకు సత్ఫలితాలు చేకూర్చేవి కావలెయును.

ఒక సత్కార్యము తరువాత గతం కన్న అధికంగా విధేయతను చూపించుచు క్షమాపణలు కోరుచు అల్లాహ్ సన్నిదిలో మిక్కిలి సత్కార్యములు ఆచరించుటకు దు:ఆలతో అతని అనుగ్రహమును యాచించువారే స్వచ్ఛమైన విశ్వాసి అని గుర్తుంచుకొనవలెను. తద్వార ఈ పరంపర కొనసాగుతు ఉండును. మరియు ఈ పరంపర యొక్క చివరి ఘట్టముకూడ విజయ ప్రధమగును.

హ్రజత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) ఇట్లనిరి. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం దుఆ చేయునప్పుడు ఒక కుండ ఉడుకుచున్నట్లు మాకు అనిపించేది అని అనుచరులు తెలిపేవారు. తమ మనసుల సంస్కరణ వైపు దృష్టి సారించుము, ధర్మబద్ధత, పవిత్రతను కల్పించుకొనుము. మనము సత్కార్యములు చేయుచున్నామని భావించకుము. ఎందుకనగా సత్కార్యములను మించి సత్కార్యములు ఆచరించినప్పుడు కూడ అవిధేయత జనించవచ్చును. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పిరి: నేటి కాలపు ప్రజలు హజ్ చేసివచ్చాక వారి హృదయాలలో గతం కన్న ఎక్కువ అహంకారము, చేడులు ఎందుకు జనించుచున్నాయో అర్థం కావడం లేదు. వారు హజ్ యొక్క భావంను అర్థం చేసుకోక పోవడం వలనే వారిలో ఈ లోపాలు జనించుచున్నాయి. అంతేగాకుండ వీరు ఆధ్యాత్మిక ప్రయోజనాన్ని పొందుటకు కాకుండ కేవలం హాజీలమని పిలిపించు కొనుటకు హజ్ చేయుచున్నారు. కావున వీరు గర్వపడుచున్నారు. ఈ విషయంను తెలుపుచు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక వినోధ కథను వినిపించిరి. ఒక వృద్దురాలు చలి కాలపు ఒక రాత్రి వేళలో స్టేషన్‌లో కూర్చొని యున్నది. ఏవరో ఒకరు ఆ వృద్దురాలి దుప్పటిని లాక్కొనిరి. ఆమేకు చలి వేయగా దుప్పటి కప్పుకొనుటకు ప్రయత్నించగా తన దుప్పటి ఎవరో తీసుకెళ్ళినట్లు గమనించినది. వెంటనే ఆ వృద్దురాలు ఓ హాజి సోదరులారా! నాకు ఉన్నది ఒకటే దుప్పటి. దాని అవసరం నాకు గలదు. కావున నాకు తిరిగి ఇచ్చివేయుము అని ఆరవడం ప్రారంభించినది. ఆ దుప్పటిని దొంగిలించిన వ్యక్తి ఎక్కడికి వెళ్ళకుండ సమీపంలోనే కూర్చొని యున్నాడు. ఆ అరుపులకు అతడు సిగ్గుతో తలదించుకొని ఆ దుప్పటిని ఆ వృద్దురాలికి ఇస్తు నీ దుప్పటిని దొంగిలించినది హాజియే నని ఎలా తెలుసుకున్నావని ప్రశ్నించెను. అందుకు ఆ వృద్దురాలు ఈ కాలంలో ఇంత కఠినంగా హాజీలు కాకుండ మరేవ్వరు వ్యవహరిస్తారని సమాధానం ఇచ్చెను.

కావున మనము సత్కార్యములను కొనసాగించుచున్నామని, మనము సదుద్ధేశమును కలిగియున్నామని భావించకుము. వ్యక్తి ఎంత పుణ్యమైన పని చేసినను అందులో దుష్కార్యము ఏర్పడవచ్చును. వ్యక్తి ఎంత మంచి ఉద్ధేశము కలిగియున్నను అతని విశ్వాసము చెడిపోయే అవకాశమున్నది. ఎందుకనగా విశ్వాసము మన కర్మల ఫలితముగా రాదు. అల్లాహ్ తఆలా కరుణతో వచ్చును. (ఇదొక ప్రాథమిక విషయము. దీనిని గుర్తుంచుకొనుము.) మన కర్మలు ఎన్ని ఉన్నను అల్లాహ్ తఆలా కరుణ లేనిచో, అతని అనుగ్రహము లేనిచో విశ్వాసము సంపూర్ణము కాదు. కావున మీరు సదా అల్లాహ్ తఆలా కరుణపై దృష్టి సారించుము. మీ దృష్టి సదా అతని చేతుల వైపు యుండవలెను. అల్లాహ్ తఆలా ద్వారము నుండి బయటికి వచ్చిన తరువాత మరే ద్వారము నా కొరకు తెరుచుకోదని భావించినప్పుడే అల్లాహ్ తఆలా అనుగ్రహమును అతడు ఆకర్షించును. అందుకే మీ చూపు ఎల్లప్పుడు అల్లాహ్ తఆలా వైపు యుండవలెను. ఎప్పటివరకు నీవు నీ దృష్ఠిని అతనివైపే కేంద్రీకరించెదవో అప్పటివరకు నీవు రక్షణలో ఉండెదవు. ఎందుకనగా ఎవరి దృష్ఠి దేవుని వైపు కేంద్రీకృతమై ఉంటుందో అతనికి నష్టమును ఎవరు కల్గించలేరు. కాని ఎప్పుడైతే దృష్ఠి అల్లాహ్ తాలా నుండి ప్రక్కకు మళ్ళునో, అప్పుడు ఆ వ్యక్తి ఎన్ని సత్కార్యములు చేసిన వాడైనను, ఎంతో సదుద్దేశమును కల్గి యున్నను, అతనికి ఆశ్రయము ఎక్కడ లభించదు. అంతేగాకుండ అతను షైతాన్ ప్రక్కలో చేరెదను.( సేకరణ: ఖుత్బాతే మహమూద్ , సంపుటి 17, పుట 216-217) కావున సదా పశ్చత్తాపము. క్షమాపణ, అల్లాహ్ తఆలాతో అనుగ్రహమును కోరుచు, అతని దయను ఆశించుచు, అతన్ని ఆకర్షించుటకు ప్రయత్నించినప్పుడే అంతము విజయవంతమగును.

హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వినిపించిన మరొక ఘటణను హ్రజత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) ఇట్లు వినిపించిరి: హ్రజత్ అబూబకర్ రజియల్లాహు అనుహు లేదా హ్రజత్ ఉమర్ రజియల్లాహ్ తాలా అనుహు ( నాకు సరిగా గుర్తుకు లేదు) గారి ఇంట్లో దొంగలు పడిరి, వారి ఆభరణములను దోచుకెళ్ళిరి, అందుకు వారి సేవకుడు ఒకరు అల్లాహ్ తాలా గారి ఖలీఫా గారి ఇంట్లోనే దొంగతనం చేసే దుర్మార్గుడు కూడ ఈ ప్రపంచములో ఉన్నాడా, వాడికి ఏ మాత్రం సిగ్గులేదా అని తిట్టుచుండెవాడు. ఆ సేవకుడు దొంగతనం చేసిన వారిపై వారి దొంగతనం తొందరగా బయటపడాలి, వాడు తొందరగా నాశనం కావాలి అని శాపనార్ధములు పెట్టుచుండెవాడు. చివరికి అన్వేషించగా, అన్వేషించగా ఒక యూదుని వద్ద ఆ ఆభరణములను తాకట్టు పెట్టినట్లు తెలుసుకున్నారు. అప్పుడు ఆ యూదున్ని నీవద్ద దీనిని ఎవరు తాకట్టు పెట్టినారని నిలదీయగా ఆ యూదుడు శాపనార్ధాలు పెట్టుచున్న ఆ సేవకుని నామమునే చెప్పెను.

కావున కేవలం నోటితో శాపనార్ధాలు పెట్టడం, నోటితో కేవలం విధేయున్ని అని వాగ్దానాలు చేయడం వంటివి నిష్రయోజనాలే. ఆచరణయే ముఖ్యమైనది. అలా కాకుండ కేవలం నోటితో విధేయుడనని వాగ్దానాలు చేయువారే కొన్ని సందర్భాలలో అందరికన్న పెద్ద కపటులగుదురు.

( సేకరణ: ఖుత్బాతే మహమూద్, సంపుటి 17, పుట 516)

కావున ఇది చాలా ఆలోచించుకోవలసిన అంశం. దీనివైపు ప్రత్యేక శ్రద్దను చూపవలెయును.

అహ్మదియ్యత్‌కు శత్రువైన ఒక వ్యక్తి గురించి ప్రస్తావించుచు హ్రజత్ ముస్లెహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఇట్లనిరి. మేము అహ్మదియ్యత్‌ను తొక్కి వేయుదుమని తీర్మానించినామని అతడు సవాలు విసిరెను. నీవు తొక్కి చూడుమని నేను కూడ అతనికి సమాధానము ఇవ్వవచ్చును. కాని అతనితో నేనిట్లంటిని. ఒకరిని అంతము చేయడం, చేయక పోవడం అల్లాహ్ తఆలా అధికారములో గలదు. అతడు అనగా అల్లాహ్ తఆలా అంతము చేయదలచినచో మీలోని ఎవరు ప్రయత్నించవలసిన అవసరము లేదు. అతడు స్వయముగా అంతమొందించును. కాని అతడు మమ్ములను కాపాడదలచినచో ఎవరు అంతము చేయలేరు. నేనది చేయుదును, నేనిది చేయుదునని అనే ప్రగల్భాల నుండి ధర్మబద్ధతయే రక్షించును. ధర్మబద్దతయే మనకు సరైన సమాధానంను నేర్పును. అందువలనే హ్రజత్ ముస్లెహ్ మౌవూద్ ( ర.అ) అతనికి ఇలా సమాధానం ఇచ్చిరి: మేము ఏమి చేయలేము. ఒకవేళ అల్లాహ్ తాలా మమ్ము కాపాడ దలచినచో మీరు మమ్ములను ఏమియు చేయలేరు. మమ్ము మీరు ఆపలేరు. నేనది చేయుదును, నేనిది చేయుదునని అనే ప్రగల్భాల నుండి ధర్మబద్ధతయే రక్షించును. కేవలం వాగ్దానాలు ఏ ప్రయోజనాన్ని చేకూర్చలేవు.

హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పిరి: ఖాదియాన్ లేదా మరొక ప్రాంతములో గత్తర వ్యాది ప్రభలినది. జనాజ సమయంలో జనాజను ఎత్తుకునే వ్యక్తి ఒకరు ఇలా అనిరి, వీరే స్వయంగా మరణించుచున్నారు. గత్తర వ్యాది ప్రభలినప్పుడు కూడ ప్రజలు తినడం, త్రాగడం వీడడం లేదు. కడుపు నిండ తినుచున్నారు. కనీసం ఇవి గత్తర ప్రభలిన రోజులని కూడ ఆలోచించడం లేదు. మమ్ము చూడుము, మేము ఎంత అల్పహారమును తీసుకొనుచున్నామో, కేవలం ఒకే ఒక చపాతిని భుజించుచున్నాము, కాని ఈ దుర్మార్గులు బలవంతముగా లోనికి నెట్టుచు తినుచున్నారు. గత్తర వ్యాది సోకగానే మరణించుచున్నారు అని అనేవాడు. మరుసటి రోజు మరో జనాజ రావడంతో ప్రక్కన ఉండేవారు రోజు అతని మాటలు వినలేక విసుగు చెందేవారు. కావున వారిలో ఒక వ్యక్తి ఈ జనాజకు చెందిన వ్యక్తి ఎలా ఉన్నాడని ప్రశ్నించగా, జనాజను మోయువారిలో ఒకరు ఈ వ్యక్తి అల్పహారము తీసుకునే వ్యక్తి వలే ఉన్నాడు అని సమాధానం ఇచ్చెను. కావున మేము అది చేస్తాము, మేము ఇది చేస్తాము అని అనవసరపు సవాల్లు విసరడం ఏం ప్రయోజనాన్ని ఇస్తుంది.

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 6. Thursday, 02, SEP 2021 Issue No. 35.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.575/- (Per Issue: 11/- ) (WEIGHT: 20-50, grms / issue)

కాని అల్లాహ్ తాలా మాకు ఏమి చెబుతే మేము కూడ ఫలాన జరుగుతుందని చేబుతాము. అల్లాహ్ తాలా చెప్పినవన్ని దాచిపెట్టడం దాసత్వం అనబడదు. అల్లాహ్ తఆలా ఇట్లనెను. كَتَبَ اللّٰهُ لَاَغْلِبَنَّ اَنَا وَرُسُلِىْ అనగా నేను, నా ప్రవక్తలు జయింతుమని అల్లాహ్ తఆలా వ్రాసిపెట్టెను. ఒకవేళ ఇప్పుడు ఎవరైన మేము మిమ్ములను తొక్కివేయుదు మని అన్నచో, అది నా శక్తికి సంబంధించిన విషయమైనచో నేను ఏమియు చేయలేను. కాని పైన తెల్పిన అల్లాహ్ ఆదేశము అహ్మదియ్యత్‌కు కూడ వర్తించినచో మమ్ములను ఏవరు ఏమి చేయలేరు. అహ్మదియ్యత్ తప్పకుండ ఒకరోజు విజయమును సాధించును. ఇన్షా అల్లాహ్. ( సేకరణ: ఖుత్బాతే మహమూద్ సంపుటి 17, పుట 343) మన ప్రాణముల కంటే ఎక్కువ అల్లాహ్ తఆలా వాగ్దానమములపై మనకు నమ్మకము గలదు. అహ్మదియ్యత్ తప్పక విజయము సాధించును. ఈ విజయము మన జీవితములో రావచ్చును లేదా తరువాత వచ్చును. కాని మనసంతానం ఈ విజయమును తిలకించుటకు, మనము ఈ విజయములో భాగస్వాములగుటకు నిష్టాపరతపై నిలబడవలసిన అవసరమున్నది.

దు:ఆలు ఏవిధముగా చేయాలి, అహ్మదీయులకు ఎదురవుతున్న ఈ కష్టాలనుండి ఏవిధముగా బయట పడాలి అనే అంశాలను గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెలిపిన విధాలను గుర్తు చేస్తు హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) ఇలా సెలవిచ్చిరి: ఒక తల్లి తన బిడ్డపై చూపించు ప్రేమయే ఈ ప్రపంచములో స్వచ్ఛమైన ప్రేమకు ఉదాహారణగా మనము గుర్తించవచ్చును, లేదా తల్లికి తన కుమారుడిపై గల ప్రేమను ఉదాహారణగా చెప్పుకోవచ్చును. కొన్ని సమయాలలో తల్లి ఎదలో పాలు ఉండవు, కాని పిల్లవాడు గుక్కపెట్టి ఏడవడం వలన ఎదలోకి పాలు వచ్చును. ఏ విధముగానైతే పిల్లవాడు ఏడవకుండ తల్లి ఎదలో పాలు రావో, అదే విధముగా అల్లాహ్ తాలా తన అనుగ్రహమును భక్తుని ఆర్తనాధలతో ముడిపెట్టి యున్నాడు. భక్తుడు ఆర్తనాధాలు మొదలు పెట్టగానే భగవంతుని అనుగ్రహములు కురవడం మొదలవును. అందుకే నేను తెల్పినట్లు మన నుంచి పూర్తిగా చివరి వరకు ప్రయత్నములు కొనసాగుచుండ వలెను. కాని కపటుల ప్రయత్నములు కాకూడదు. మన ప్రయత్నముల తదపరి మనకు సాధ్యమైనంత వరకు దు:ఆల ద్వారా చివరి వరకు ప్రయత్నములు కొనసాగించవలెను.

హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ ( ర.అ) ఆ కాలంలో కూడ 7 ఉపవాసములు ఉండమని మరియు దు:ఆలు చేయమని ప్రోత్సహించిరి. కొన్ని సం॥ల క్రితం జమాఅత్ సభ్యులకు ఉపవాసములు ఉండవలెనని నేను కూడ చెప్పితిని.( ఖుత్బాతే మస్రూర్ సంపుటి9, పుట 501– 502) దీనిని ఆచరించువారు జమాఅత్‌లో ఇప్పటికి కొందరున్నారు. కనీసం మనమిప్పుడు 40 ఉపవాసములు వారానికొకటి చొప్పున అనగా ప్రత్యేకముగా 40 వారాల వరకు ఉపవాసము లుండవలెను. దుఆలు చేయుము, నఫిల్ నమాజులు చదువుము, దానములు చేయుము, ఎందుకనగా జమాఅత్‌లలో కొనసాగుచున్న స్థితులను బట్టి కొన్ని చోట్ల చాలా కఠినత్వము వచ్చుచున్నది. ఏవిధముగా పిల్లవాడు రోధించినప్పుడు తల్లి ఛాతిలో పాలు వచ్చినట్లే మనము అల్లాహ్ తఆలా ఆస్థానములో రోధించినప్పుడు ఆకాశము నుండి మన పోషకుని సహాయము అవతరించును. ఇన్షాఅల్లాహ్. మన మార్గములో గల అవరోధములు, కష్టములు దూరమగును. గతములో కూడ దూరమైనవి, ఇప్పుడు కూడ ఇన్షాఅల్లాహ్ దూరమగును.

హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) ఇట్లనిరి. కొన్ని కష్టములను దూరము చేయుట మన పరిధిలో యుండదు. మనము శత్రువు నాలుకను మూయలేము. అతని కలమును నిలువరించలేము. వారి నాలుక, కలము నుండి వెలువడే దానిని వినే, చదివే సాహసము మనము చేయలేము. ( నేడు మనము చూస్తున్నట్లుగా పాకిస్థాన్‌లో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారికి వ్యతిరేకంగా చాలా దారుణమైన పదజాలంతో గోడ పత్రాలు అంటించుచున్నారు. ఆంగ్లేయుల అధికారంలో కూడ అధికారులకు ఈ విషయంను గూర్చి పిర్యాదు చేయడమైనది. కాని వారు విని కూడ విననట్లే ప్రవర్తించేవారు, చెవిటి వారి వలే వినేవారు) హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) మరల ఇలా తెల్పిరి: ఆ దారుణమైన పదజాలంనే ఆ కాలంలో కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పట్ల ఉపయోగించేవారు. ఒకవేళ ఆ పదజాలంను మరే ఇతరులకు ఉపయోగించిన దేశమంతయు మంటలు రాజుకొనేవి. అలాంటివి పదే పదే వారు ఆ పదజాలంను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పట్ల ఉపయోగించే వారు. అయిన కూడ వారికి వ్యతిరేకంగా ఏనాడు కూడ చట్టపరమైన చర్యలు తీసుకోలేదు. ( ఆ కాలపు విషయం ఇది) అంతేగాకుండ కొందరు అధికారులే అహ్మదీయులకు వ్యతిరేకంగా ఏమి చేసిన ఎలాంటి చర్యలు తీసుకోబడవని, కావున మీ ఇష్టం వచ్చినట్లు చేసుకోండి అని నమ్మకంను కల్గించినట్లు కూడ నాకు తెలిసినది.

( సేకరణః ఖుత్బాతే మహమూద్ సంపుటి 17, పుట 152–153)

గతంలోకూడ ఇలాంటి నడవడే ఎదురైనది. అయినను అల్లాహ్ తాలా అనుగ్రహము వలన ప్రతి ఆటంకమునకు ఫలితముగా జమాఅత్ అభివృద్ధి చెందినది. ఇది ఆ కాలం నాటి ప్రభుత్వ విధానం, ఆనాడు ఎలాంటి చట్టాలు చేయబడలేదు. కాని పాకిస్తాన్‌లో అహ్మదీయులకు వ్యతిరేకంగా చట్టము గలదు. వ్యతిరేకులకు ఆ చట్టము సహకరించును, వ్యతిరేకులు తలచినది చేయుదురు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు వ్యతిరేకంగా నోటికి వచ్చినట్లు దూషింతురు. అహ్మదీయులను హింసలకు గురిచేయుదురు. న్యాయస్థానములు కూడ ఇప్పుడు చిన్న చిన్న విషయములపై శిక్షించుటకు కంకణం కట్టుకొన్నవి. కావున మనము అల్లాహ్ తఆలా ఆస్థానములో అధికముగా రోధించవలసిన అవసరమున్నది. ప్రతేక్యముగా పాకిస్తాన్ అహ్మదీయులు గతము కంటే అధికముగా ఇటువైపు దృష్టి సారించవలెను. విధేయతతో అల్లాహ్ తఆలా ఆస్థానములో మోకరిల్లుము. నవాఫిల్ చదువుచు దానములు చేయుము, ఉపవాసములుండుము. దుఆలు చేయుచు అల్లాహ్ తఆలా కరుణను ఉప్పొంగించనిచో మనకు మరో మార్గము లేదు. ఎక్కడెక్కడ అహ్మదీయులపై ఈ హింసలు జరుగుచున్నవో, ఏ ఏ దేశములలో, ఏ ఏ ప్రాంతములలో ఈ హింసలు జరుగుచున్నవో అక్కడి అహ్మదీయులకు అల్లాహ్ తఆలా ఇటువంటి దుఆలు చేయు అనుగ్రహమిచ్చు గాక! అవి అల్లాహ్ తఆలా సింహాసనమును కదిలించుగాక! ఇతర అహ్మదీయులు కూడ జమాఅత్ ప్రగతి, హింసల నుండి మోక్షము పొందుటకు దుఆల వైపు ప్రత్యేక శ్రద్ధ వహించుటకు అల్లాహ్ తఆలా అనుగ్రహించుగాక! (ఆమీన్)

❁❁❁❁❁❁

**యా రబ్బి ఫస్మఅ దుఅయీ వ మజ్జిక్ ఆదాఅక వ ఆదాయీ, వఅన్‌జుజ్ వాదక, వ అన్‌సుర్ అబ్దక, వ అరినా అయ్యామకా, వ షహ్హిర్‌లనా హుసామక, వలా తజర్ మినల్ కాఫిరీన షరీరా.**

అనువాదము: ఓ నా ప్రభువా! నీవు నా ప్రార్ధనలను ఆలకించుము.మరియు నీ శత్రువులను, నా శత్రువులను తూనతుకలు చేయుము.మరియు నీ వాగ్దానమును పూర్తిచేయుము. నీ భక్తులకు సహాయమును నొసంగుము. మాకు మా (శుభప్రదమైన) దినములను తిలకింపజేయుము, మా కొరకు నీవు ఖడ్గము చేత భూనుము. ధిక్కరించు వారిలో ఏ ఒక్క దుష్టిడిని వదలకుము.

mta INTERNATIONAL
WATCH LIVE
for children's classes, friday sermons, and more

AL ISLAM
Al Islam - Official website of Ahmadiyya Muslim Community

AHMADIPEDIA
AhmadiPedia.ORG is an official publication of the Worldwide Ahmadiyya Muslim Jamaat, edited and managed by the Ahmadiyya Archive & Research Centre.
Search

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz